నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
బుధవారం
24.09.2025


# భారీ వర్షానికి ఇల్లు కూలింది

## ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ ఆగ్రహం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**



ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామస్థురాలు కొలిపాక సరోజన నివాసం పూర్తిగా కూలిపోయింది ఈ ఘటనతో గ్రామంలో కలకలం రేగింది కూలిన ఇల్లు పరిస్థితిని బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా నాయకుడు చదిరం రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రభుత్వం నిజమైన పేదలను పక్కనబెట్టి తమ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇండ్లు కేటాయిస్తోందని ఆయన ఆరోపించారు ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి మరిన్ని సౌకర్యాలు అందజేసి అసలు నిరుపేదలను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు ఇంతవరకు నిరుపేదలు ఆశ్రయం లేక నానా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మౌనం వహిస్తోందని రాకేష్ విమర్శించారు కొలిపాక సరోజనకు తక్షణ సహాయం అందించి తగిన న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పేదలకు చెందాల్సిన హక్కులు వేరే దారి తిప్పకుండా న్యాయంగా అందజేయాలని రాకేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండ రైతులు పండించిన పత్తి పంట ను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చెయ్యాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మంగళవారం కలెక్టరెట్ సమావేశం హాలు నందు పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ ముందస్తు చర్యల్లో బాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా లో సుమారుగా 2లక్షల 46 వేల 725 ఎకారాలలో పత్తి సాగు ఐనదని, 2 లక్షల 68 వేల 282 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 2025-26 సం, సీజన్ పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లులు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమానికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతా లను ఆధార్ తో అనుసంధానం చేసికునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్ లైన్ లో ఫీడు కాని రైతుల లిస్టు కు ఏ ఇ ఓ సర్టిపై చేస్తే ఆన్ లైన్ దృవీకరణ ఇవ్వాల్సి ఉంటుందని, నకిలీ దృవీకరణ సర్టిఫికేట్ లు జారి చేస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం గ్రేడ్ వన్ కు మద్దత్తు దర రూ 8110 /-లు ,గ్రేడ్ -2 రకానికి రూ 7710 /- ప్రతి క్వింటాలు కు మద్దత్తు దర నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రతి పత్తి మిల్లు వద్ద ముందస్తు గా తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, తూనికలు కొలతల శాఖ అధికారులకు ఆదేశించారు. అగ్ని ప్రమాధాలు సంభావించకుండ ఫైర్ శాఖ ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలేత్త కుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 14 జిన్నింగ్ మిల్లుల నుండి, సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు ప్రారంభమవుతుందన్నారు.అన్ని శాఖ ల అధికారులు





రైతుల కోసం పని చేయాలన్నారు. సమావేశం లో అడిషనల్ ఎస్ పి రాము నాయక్, అసిస్టెంట్ మేనేజర్ సి సి ఐ ప్రజక్త , మార్కెటింగ్ అధికారి సారంగపాని, వ్యవసాయ అధికారి రాజా రత్నం ,మార్కెట్ కమిటి చైర్మెన్లు, కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు విద్యుత్, రవాణా, పోలీస్, అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# యోగతో ఆరోగ్యం, ప్రశాంతత

## - పతాంజలి యోగ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్, తాండూరు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్

**తాండూరు, సెప్టెంబర్ 23**

యోగతో ఆరోగ్యం, ప్రశాంతత, మనశాంతి కలుగుతుందని పతాంజలి యోగ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్, తాండూరు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ తెలిపారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ఆర్యసమాజ్లో యోగ తోపాటు పదోన్నతిపొందిన ఉపధ్యాయులు మధుసూదన్ రెడ్డిని సన్మానించారు. యువకులు, అధికారులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు యోగ తో పాటు వాకింగ్, జాకింగ్, రనింగ్ చేయడం ఎంతో ఆరోగ్యం అని తెలిపారు. డబ్బులు ఎంత సంపాదించినా ఆరోగ్యం బాగా లేకపోతే వ్యర్థమే అన్నారు. వ్యాయామం, ప్రాణయం తో ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు నిత్యం కొంత సమయం కేటాయించి యోగ చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం కంటే మిన్న మరొకటి లేదని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు యోగ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఆయుర్వేద శిబిరానికి విశేషా స్పందన

**తాండూరు, సెప్టెంబర్ 23**

తాండూరులో ఉచిత ఆయుర్వేదశిబిరానికి విశేషా స్పందన లభించింది. మంగళవారం తాండూరు పట్టణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పతంజలి యోగ సమితి, ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరము నకు ఘనమైన ఆదరణ లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ బి కమల మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో డాక్టర్ నసీన్ సుల్తానా, డాక్టర్ గణపతి రావు డాక్టర్ మౌనిక, పదిమంది ఆయుర్వేద వైద్య బృందం వివిధ రకాలైన వ్యాధులతో బాధపడుతున్న పేషంట్లకు పరీక్ష లు నిర్వహించి ఔషధాలను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కమల మాట్లాడుతూ స్వస్థనారి స్వస్థ పరివార్ అభియాన్ కార్యక్రమం కింద పదవ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్స దినోత్సవాన్ని తాండూరు పట్టణంలో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని, భారతీయ వైద్య విధానం అయిన ఆయుర్వేదం వ్యాధుల యొక్క మూలంలో పనిచేస్తాయని రాబోయే కాలమంతా ఇంటెగ్రేటెడ్ వైద్య విధానం అవలంబించాల్సి ఉంటుందని అందులో ఆయుర్వేదం ప్రముఖ పాత్ర వహిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పతంజలి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పటేల్ శివకుమార్ మాట్లాడుతూ ఆయుర్వేదం సనాతనమైన చికిత్స విధానమని ఖర్చు తక్కువ నే కాకుండా పేషంట్ ఫ్రెండ్లీ వైద్య విధానమని చాలా వ్యాధులు ఆపరేషన్ లేకుండా కూడా యోగ ఆయుర్వేదంతో నయం చేసుకోవచ్చుని కావున ఇమ్యూనిటీని పెంచుకోవడానికి వివిధ రకాలైన వ్యాధుల బారిన



పడకుండా లైఫ్ స్టైల్ ని మార్చుకోవడం ప్రతిరోజు యోగా శారీరక వ్యాయామం చేసుకోవడం వల్ల మనం ఆర్థికంగా శారీరకంగా మానసికంగా బలమైన సమాజంగా ఎదిగొచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కార్యదర్శులు శ్రీ శ్రీనివాస్, శ్రీ వినోద్ కుమార్ , యోగాచార్య ప్రవీణ్ , తిప్పయ్య, పతంజలి సభ్యులు, పాల్గొన్నారు.

# శాసన మండలి సభ్యులు, మాజీ మంత్రి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

## - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పామేనా భీమ్ భరత్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జనం మెచ్చిన నేత జనం కోసం తపించే నేత ప్రజలు మెచ్చిన నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పట్నం మహేందర్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా ఈ రోజు బంజారాహిల్స్ లోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువ తో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు చేవెళ్ళ నియోజక వర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , బ్లాక్ ప్రెసిడెంట్ లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.....



# సెప్టెంబర్ 30లోగా వర్మి కంపోస్ట్ విక్రయించాలి డిఎల్డిఓ నాగలక్ష్మి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

సెప్టెంబర్ 30లోగా వర్మి కంపోస్ట్ విక్రయాలు జరిపి మరల వర్మీ కంపోస్టు తయారు చేసే విధంగా చూడాలని నర్సీపట్నం డి ఎల్ డి వో నాగలక్ష్మి కార్యదర్శి కి సూచించారు. చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి సచివాలయ పరిధిలోనీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఆమె మంగళవారం అకస్మికంగా పరిశీలించారు. తయారైన వర్మి కంపోస్ట్ నిల్వలు ఉండడంతో వాటిని విక్రయించి వర్మీ కంపోస్ట్ ఉత్పత్తికి శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం ఐవిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కొత్త పల్లిలోని పలు వీధుల్లో పర్యటించి చెత్త సేకరణకు కాపు మిత్రలు వస్తున్నది లేనిది చెత్త సేకరిస్తున్నది లేనిది గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లిలో వర్మీ కంపోస్ట్ అధికంగా తయారు చేస్తుండటంతో ఆమె సిబ్బందిని అభినందించారు. గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడమే కాకుండా వర్మి కంపోస్ట్ ఉత్పత్తికి శ్రద్ధ చూపాలని కార్యదర్శి గోపికి సచివాలయ సిబ్బందికి క్లాప్ మిత్రులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో (ఏవో) శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ మంత్రి ప్రభుత్వ చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## - నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రివర్యులు ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన సందర్భంగా వారి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఇందులో నవపేట్ మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి , వట్టిమినపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి , నరసింహారెడ్డి , బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్ , మల్లేశం , మహేందర్ రెడ్డి , బాల్ రెడ్డి . లక్ష్మణ్ . మండల నాయకులు తో కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది



నీలగిరివార్త

## సంపాదకీయం

# భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం !

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధా లు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్-1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్-ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు. అమెరికా తోడు వచ్చింది కనుక ఇక తమకు తిరుగులేదని భావిస్తోంది. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కూడా ఓ రకంగా పాక్‌కు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలుగానే చూడాలి.

# మావోయిస్ట్ పార్టీలో గందరగోళం

## మల్లోజుల లేఖపై పార్టీలో అసహనం

## పార్టీకి సంబంధం లేదని వెల్లడి

## వేణుగోపాల్‌ను ఉద్యమద్రోహిగా ప్రకటన

## ఆయుధాలు సరెండర్ చేయాలని ఆదేశం

**ఖమ్మం,సెప్టెంబర్23నీలగిరి వార్త ప్రతినిధి**

మావోయిస్ట్ పార్టీలో గందరగోళం నెలకొంది. అగ్రేతలు ఒక్కొక్కరే నేలకు ఒరుగుతున్నారు. పటిష్ట నాయకత్వం లేకుండా పోయింది. దీనికితోడు కోవర్ట్ ఆపరేషన్లు పార్టీ ఉనికినే దెబ్బతీస్తున్నాయి. మరోవైపు వరుస ఎన్÷-కౌంటర్లు పార్టీని తుడిచి పెట్టేలా చేస్తోంది. ఆపరేషన్ కగార్‌తో నేతలను మట్టుబెడుతున్నారు. రిక్రూట్‌మెంట్ కూడా పూర్తిగా ఆగిపోయింది. ఈ క్రమంలో సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని మావోయిస్టు సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. దీంతో తేరుకున్న మావోయిస్టులు అది పార్టీ విధానం కాదని ప్రకటించింది. ఆయనను ఉద్యమద్రోహిగా ప్రకటించింది. మల్లోజులపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు-, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటు-ందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నా మంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేఖ విడుదల చేసిన క్రమంలో పార్టీలో గందరగోళం ఉందని అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు. మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతి లో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటు-న్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోంశాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు- తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యం లో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది.ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు- మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు- తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటు-న్నట్టు- ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు- వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరు లతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు- పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకరదాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు- 28 మంది కేంద్ర కమిటీ- సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు- పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల ప్రక్రియను సగంలో వదిలి వేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు-, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు- వెల్లడించారు. తమ పార్టీ ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్టు- పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు మల్లోజుల వ్యవహారంతో మావోయిస్టుల్లో భేదాభిప్రాయాలు బట్టబయలు అయ్యాయి.

# యూరియా కోసం తప్పని యాతన

## ప్రభుత్వ ప్రకటనలపై రైతుల మండిపాటు

**విజయవాడ,సెప్టెంబర్23నీలగిరి వార్త ప్రతినిధి**

ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది యూరియా కొరత తీవ్రస్థాయిలో కనిపిస్తోంది. గతంలో ఎప్పుడు సహకార సంఘ కార్యాలయాలకు మహిళలతో సహా వెళ్లి యూరియా కావాలంటూ లైన్ లో నిలబడిన పరిస్థితులు అంతంత మాత్రమే. కానీ ఈ ఏడాది వ్యవసాయ అధికారులు లెక్కల ప్రకారం ... అవసరానికి మించి అమ్మకాలు చేసినట్లు- చెబుతుండగా, మరోవైపు రైతులు మాత్రం యూరియా లేదంటూ ఆందోళన చేస్తున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. అసెంబ్లీలో సైతం మంత్రి అచ్చన్నాయుడు యూరియా కొరత లేదన్నారు. కావాలనే గందరగోళం సృష్టిస్తున్నారని చెప్పారు. కానీఈ పరిస్థితి మంగళవారం పలు గ్రామాల్లో నెలకొంది. రైతులు వేలల్లో ఉండగా, యూరియా కట్టలు మాత్రం వందల్లో సరఫరా జరిగింది. ఈ విషయమై అక్కడ వైసిపి నాయకులు మాట్లాడుతూ ... అధికారులు కాకి లెక్కలు చెబుతున్నారని ఆగ్రహించారు. వాస్తవ పరిస్థితులు చూస్తే యూరియా అవసరమైన స్థాయిలో సరఫరా జరిగితే రైతులు ఎందుకు రోడెక్కుతారని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే ఎక్కడైనా యూరియా అంటూ ఆందోళన చేస్తుంటే కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వం ఆదేశిస్తుందంటూ, ఉమా ఆవేదన చెందారు. మొత్తం మీద మంగళవారం పెనుగోలను లో 25 టన్నులు, రాజవరం 5 టన్నులు, ఊటు-కూరు 16 టన్నులు యూరియా సరఫరా జరిగింది. ఈ విషయమై వ్యవసాయ అధికారి వల్లభనేని హరీష్ మాట్లాడుతూ ... గత ఏడాది కంటే ఈ ఏడాది మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎక్కువ యూరియాను సరఫరా చేసి రైతులకు అందజేసినట్లు- తెలిపారు.

# ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలి డిఎల్డిఓ నాగలక్ష్మి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని పంచాయతీల్లో ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని నర్సీపట్నం డి ఎల్ డి వో నాగలక్ష్మి కార్యదర్శులకు సూచించారు. మంగళవారం చీడికాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు ఒకరోజు నిర్వహించిన పి4 శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటి పనులు వసూలు చేయడంలో దృష్టి పెట్టాలని, సకాలంలో వసూలుచేసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఇదే కాకుండా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సర్వేలు నిర్వహించి ప్రభుత్వ కార్యాచరణను అమలు చేసేందుకు సహకరించాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచడమే కాకుండా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై శ్రద్ధ చూపి వర్మి కంపోస్ట్ ఉత్పత్తికి ప్రధాన తీవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, యు పి ఆర్ డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# చోడవరం జలమయం

## వర్షం పడితే చాలు చెరువులను తలపిస్తున్న వీధులు.

## వీధి రోడ్లపై పారుతున్న మురుగునీరు

**చోడవరం నీరగిరి వార్త ప్రతినిధి**



అనకాపల్లి జిల్లా చోడవరం మండల హెడ్ క్వార్టర్ లో మంగళవారం మూడు గంటల నుండి ఏకతోటిగా భారీ వర్షం పటంతో చీడికాడ రోడ్డు, గుని శెట్టి వారివీధి, పూర్ణ థియేటర్, ప్రాంతాలు జలమయమయ్యాయి. తెలంగాణ లోని హైదరాబాదు మాదిరిగా వీధులన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.దీంతో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని స్థానికులు చెబుతున్నారు. ఏమాత్రం వర్షం పడినా చాలు ఈ ప్రాంతమంతా చెరువుల్లా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. అధికారులకు పలుమార్లు తెలిపిన స్పందించడం లేదని దీంతో వర్షం పడిన సమయంలో ఈ ప్రాంతంలో రాకపోకలు స్తంభించి పోతున్నాయని ఈ ప్రాంతీయులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. నియోజకవర్గంలోని బుచ్చయ్య పేట మండలం కల్వటంలో వాహనదారులకు నానా ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది గాని మండల అధికారులు జిల్లా అధికారులు పట్టించుకోవాలని స్థానికులు కోరుతున్నారు. డ్రైనేజీలు ఉడుకు పోవడం కారణంతో రోడ్డు ఇరుపక్కల కొత్త ఇల్లు కట్టడం షాపులు ఆక్రమణ జరుగుతున్నాయి. దీంతో డ్రైనేజీలు లో వర్షం నీరు వెళ్లడం లేదని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి నీరు నిలవ లేకుండా చేసి ప్రజలకు సమస్య నుండి పరిష్కారం చూపిస్తారని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.



# ఎబిఎన్. పిఆర్ఆర్ కళాశాలలో నైపుణ్య శిక్షణ కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

విద్యార్థులకు నిత్యాము వాడే దేశీయ సంరక్షణ ఉత్పత్తులపై నైపుణ్య అభివృద్ధి వర్క్షాప్ లు నిర్వహించి వారికి శిక్షణ ఇచ్చుట ద్వారా వారు ఎంట్రపెన్యూర్స్ గా ఎదిగి వారు అనేక మందికి ఉపాధి కల్పించ వచ్చు అని అని కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం రామ్మోహన్ అన్నారు.స్థానిక ఏబీఎన్ %ఽ% పి ఆర్ ఆర్ కళాశాలలో రసాయన శాస్త్రం మరియు లైఫ్ సైన్సెస్ విభాగముల అద్వర్యం లో నిర్వహించిన నైపుణాశిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం అయన ప్రారంభించారు. ఇందులో రాజమహేంద్రవరం కందికురి రాజ్య లక్ష్మి గవర్నమెంట్ కాలేజీ నుండి రిసోర్స్ పర్సన్స్ డా. ఎ.వసుందర దేవి, డా. ఎం సునీత శ్రీమతి ఎన్. స్వాతి అని కళాశాల రసాయన శాస్త్ర అధిపతి డా.రమేష్ ఎల్లాప్రగడ అన్నారు. క్లీనింగ్ పౌడర్లు, డిటర్జెంట్లు వ్యక్తిగత సంరక్షణ వస్తువులు వంటి సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన మరియు స్వల్ప ఖర్చుతో కూడుకున్న గృహ సంరక్షణ ఉత్పత్తులను ఎలా తయారు చేయాలో విద్యార్థులకు ఆచరణాత్మకముగా నర్పించుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఏలూరు సర్ సి ఆర్ రెడ్డి కళాశాల, కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కలశాల మరియు కొవ్వూరు ఎస్ వి జె సంస్కృత కళాశాల మరియు ఎ బి ఎన్ %ఽ% పి ఆర్ ఆర్ కళాశాల విద్యార్థులకు నైపుణ్యం శిక్షణ ఇచ్చుట జరిగినది విద్యార్థుల చే తయారు చేసిన వస్తువులకు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమాల్లో కళాశాల రసాయన శాస్త్ర అధిపతి డా రమేష్ ఎల్లాప్రగడ, సి హెచ్ బాలాజీ పి జి డైరెక్టర్ డా చలపతి రావు రసాయన శాస్త్ర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు



## దోమల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి డి ఎల్ డి ఓ నాగలక్ష్మి

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా దోమల బారిన పడకుండా ఉండాలని నర్సీపట్నం డి ఎల్ డి వో ప్రజలకు సూచించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం చీడికాడ మండలంలోని సిరి జామ్ పంచాయతీని పరిశీలించారు. గ్రామస్తులకు ప్రభుత్వం సరఫరా చేసిన దోమతెరలు లబ్ధిదారులకు అందాయా లేదా అన్నది తెలుసుకునేందుకు సుమారు 50 కుటుంబాలను నేరుగా కలిసి అడిగి తెలుసుకోవడమే కాకుండా దోమతెరలు విధిగా వినియోగించాలని, దీనివల్ల దోమకాటుకు గురి కాకుండా ఉండడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చు అన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సహకరించాలని తడి పొడి చెత్త వేరువేరుగా క్లాప్ మిత్రలకు అందజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి సచివాలయ ఏఎన్ఎం సుగుణ కుమారి, సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.




## " రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం" అనే ప్రోగ్రామ్ కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ మినిమమ్ టైం స్కేల్ 62 సంవత్సరాల పదవీ విరమణ ఉద్యోగి మరణిస్తే 2 లక్షలు ఇస్తున్నారు. దానిని 5 లక్షలకు పెంచాలని, కారుణ్య నియామకం ద్వారా ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. మార్కెటింగ్ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు కి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన వివరించిన విధానం పై కమిషనర్ కి ఫోన్ ద్వారా వివరించిన సమస్యలపై చర్చించారు. సూర్యనారాయణ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని . రాష్ట్ర కార్యవర్గం తరపున తూర్పుగోదావరి జిల్లా తరపున అందరూ సూర్యనారాయణ అడుగుజాడల్లో నడుద్దామని సమస్యలు పరిష్కరించుకుందామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధిద్దాం అని . ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు దాసరి మోహన్, సుంకవల్లి హరికృష్ణ, పొలిశెట్టి శివ, కొర్లపాటి సురేష్, బయ్యే గణేష్, చోళ్ళ వెంకటరాజు, మర్రి సుబ్రహ్మణ్యం, అన్నెం నాగేశ్వరరావు, రాలి బాలాజీ, వాసంతి పాల్గొన్నారు.



## స్వస్థనారి సశక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఆరోగ్యం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

మారుతున్న ఆహారపు అలవాట్ల వలన ప్రజలు అనారోగ్యాలు బారిన పడుతున్నారని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి అన్నారు మంగళవారం కొవ్వూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచిత మందులను పంపిణీ చేసి పౌష్టిక ఆహార కిట్ ను అందించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యం గా ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు వైద్యం చేయడం జరుగుతుందన్నారు . మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య విధానాల్లో మార్పులు తీసుకొస్తూ సమాజం ఆరోగ్యవంతంగా ఉండాలని సంకల్పంతో అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు 60 రకాల వ్యాధులకు పరీక్షలను నిర్మించడంతోపాటు ఆసుపత్రులను ఆధునీకరణ చేయడం జరుగుతుందన్నారు. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిని చేయడం కోసం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిల ఆకర్షణకు గురై ప్రజలు ప్రభుత్వాసుపత్రులను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలనే సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యం పై దృష్టి సారించడం జరిగిందని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సుసురపనేని చిన్ని ఆసుపత్రులు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎం పద్మ, డిప్యూటీ డిఎంహెచ్వో జె సంధ్య ఫిజీషియన్ డాక్టర్ కె శారద, సర్జన్ డాక్టర్ ఎం కోటేశ్వరి, సూపరింటెండెంట్ ఎన్ రాజేంద్రప్రసాద్, డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు



## మాల్యవంతునిపాడులో ఘనంగా"పొలం పిలుస్తుందికార్యక్రమం

ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు.. ఏ ఓ బుజ్జి భాయి

మార్కాపురం, సెప్టెంబర్ 23, నీలగిరివార్త ప్రతినిధి :






మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మాల్యవంతునిపాడు గ్రామంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమంమంగళవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. బుజ్జి బాయి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గ్రామంలోని రైతులు యూరియా కొరత గురించి ఆందోళన చెందవద్దు. రైతు సేవా కేంద్రాలు మరియు ఇతర ఎరువు షాపుల్లో కావలసినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి" అని తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు సాగు పూర్తిగా నిషేధించబడిందని, ఎవరూ దానిని సాగు చేయవద్దని రైతులకు స్పష్టం చేశారు. పొగాకు సాగు చేస్తున్న రైతులు టొబాకో బోర్డు కంపెనీలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్న ఎకరాల పరిమితిలో మాత్రమే సాగు చేయాలని సూచించారు. అలాగే, మొక్కజొన్న సాగు చేయాలనుకుంటున్న రైతులు తప్పనిసరిగా కంపెనీ నుంచి బాండ్ తీసుకోవాలని, లేదంటే మొక్కజొన్న వేసే కార్యక్రమం చేపట్టవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారులు గ్రామంలోని ఎరువు షాపులపై అకస్మాత్తు తనిఖీలు నిర్వహించి, రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు పరిశీలించారు. ఎరువులు ఎంఆర్పి ధరకు మించి అమ్మకాలు జరగకూడదని, అలాంటి చర్యలు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు తిరుమలరావు , ఈశ్వర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

యువత స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపారంగంలో అభివృద్ధి చెందాలని కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ అభిప్రాయం వ్యక్తపరిచారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సత్య శ్రీ బిర్యానీ పాయింట్ భోజన హోటల్ ను తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కంఠ మణి రామకృష్ణ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన రుచికరమైన వంటలను అందించడం వలన వ్యాపారంలో అభివృద్ధి చెందగలమన్నారు. నూతన వ్యాపారంలో దినదిన అభివృద్ధిని చెందాలని కోరుకుంటున్నామన్నారు. భోజన ప్రియులకు రుచికరమైన వంటలను అందుబాటులో ఉన్న ధరలకు అందించాలని తెలిపారు యువత స్వయం ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, తెలుగుదేశం నాయకులు బొబ్బిలి పేర్రాజు పాల్గొన్నారు.



## అమ్మవారికి సహస్ర కుంకుమార్చన కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

శరన్నవరాత్రుల లో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచిన భక్తులకు దీర్ఘాయుష్షు కలిగి సిరి సంపదలు సౌభాగ్యములు కలుగుతాయని శ్రీ రాజరాజేశ్వరి పీఠం వేద పండితులు పేర్కొన్నారు. శ్రీ శృంగేరి శంకర మఠం, శ్రీ రాజరాజేశ్వరి పీఠం పాతూరు నందు శ్రీదేవి శరన్నవరాత్రి వేడుకలను నిర్వహించారు. మంగళవారం రెండవ రోజు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి పీఠం పండితులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శరన్నవరాత్రి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తొమ్మిది రోజులు పాటు పీఠం నందు 30 రకాల హోమాలు జరుగుతాయని ప్రతి రోజు విశేష పూజలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు మహిళలు రాజరాజేశ్వరి అమ్మవారిని నిత్యం కొలవడం ద్వారా సకల సౌఖ్యములు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## గర్భిణీ లు బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి - సీ డీ పీ ఓ ఎమ్.పద్మావతి

మార్కాపురం సెప్టెంబర్ 23 నీలగిరి వార్త ప్రతినిధి:

మార్కాపురం ప్రాజెక్టు పరిధిలోనికలుజువ్వలపాడు,గజ్జలకొండ సెక్టర్ లో 8 వ రాష్ట్రీయ పోషఖ మాసం లో భాగంగా మార్కాపురం ప్రాజెక్టు డ్వాక్రా భవనం నందు రెండు సెక్టర్ లకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీడీపీఓ పద్మావతి హాజరై ప్రసంగించారు.. ఈ కార్యక్రమం టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్బంగా సీడీపీఓ పద్మావతి మాట్లాడుతూ చిరుధన్యాలు,ఆకు కూరగాయలు తగినంత పోషకాలు తీసుకోవాలన్నారు.. భద్రత రక్షణ గా ఉండాలని తెలిపారు.. గర్భవతులు, బాలింతలు,కుటుంబ సభ్యులు కూడ పోషకాలు అధికంగా తీసుకోవాలని అవగాహనా కల్పించారు.. ఈ కార్యక్రమం లో టాటా ట్రస్ట్ శ్యాంబాబు, సూపర్వాయిజర్ కృష్ణవేణి,నీలోఫర్ బేగం,రవికుమార్,రెండు మండలాల ఆయాలు, గర్భవతులు,బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



## యోజకవర్గంలో అవినీతి పై త్వరలో ఒంగోలు లో మహాధర్నా

- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం, సెప్టెంబర్ 23, నీలగిరివార్త ప్రతినిధి:

మార్కాపురం నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై త్వరలో ఒంగోలు లో మహా ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు ప్రకటించారు. మంగళవారం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో గల వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ను ప్రజలు గెలిపించారు. కానీ ఆయన ఇప్పుడు ప్రజలను విస్మరిస్తున్నారు. నియోజకవర్గంలో ఒకవైపు ఇసుక దోపిడి, బియ్యం దోపిడి, మట్టి దోపిడి, ల్యాండ్ దోపిడి, మద్యం దోపిడి వంటి ఎన్నో రకాల అవినీతులు జరుగుతున్నా, వాటిని అరికట్టేందుకు నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రతిపక్షాలపై విమర్శలే పనిగా పెట్టుకున్నారు," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అవినీతి చర్యలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు త్వరలో జిల్లా కేంద్రమైన ఒంగోలు లో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన హెచ్చరించారు. అవినీతి మీద పోరాటం కొనసాగుతుందని, ప్రజల న్యాయ హక్కుల కోసం పార్టీ తరపున ఉద్యమం ముమ్మరం చేస్తామని అన్నారాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వై ఎస్ ఆర్ సి పి నాయకులు డాక్టర్ కనకదుర్గ, డాక్టర్ మగ్బల్బాషా, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా శరన్నవరాత్రుల రెండో రోజు వేడుకలు

మార్కాపురం పదో వార్డు శ్రీ నాగేంద్ర కనకదుర్గమ్మ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి

మార్కాపురం, సెప్టెంబర్ 23: నీలగిరి వార్తనీలగిరి వార్త: ప్రతినిధి



ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం పదో వార్డులోని విజయ థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ నాగేంద్ర కనకదుర్గమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల రెండవ రోజు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, భక్తిమయంగా కొనసాగుతున్నాయి. మంగళవారం అమ్మవారు బాలత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు,అమ్మవారి ప్రత్యేక అలంకరణలు ప్రధాన అర్చకులు పోచంబొట్ల ఉదయ్ కిరణ్ శర్మ, అప్పలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఉదయం దేవతలకు అభిషేకం, అలంకారం, నైవేద్యం, దీపారాధన వంటి శోభాయమానమైన పూజలు వేడుకగా జరిగాయి. అమ్మవారిని అలా కళ్యాణోత్సవ అలంకారంలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం మంగళవాయిద్యాలతో, జైకారాలతో మార్మోగిపోయింది. అనంతరం స్థానిక మహిళలు సంప్రదాయబద్ధంగా బొమ్మల కొలువు నిర్వహించి, కుంకుమార్చనలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు నృత్యాలు, పాటలు, శ్లోకాలతో అమ్మవారిని ఆరాధించారు. అమ్మవారి భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. చిన్న పిల్లల పోటీలకు పెద్దలు, తల్లిదండ్రులు ఉత్సాహంగా హాజరయ్యారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు అత్యంత శ్రద్ధతో చేపట్టబడ్డాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పానీయం, ప్రసాదం, వరుసలలో దర్శనం వంటి ఏర్పాట్లు సజావుగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో, పూలతో అద్భుతంగా అలంకరించారు. ఈ నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజు ప్రత్యేక అలంకారాలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం కమిటీ సభ్యులు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎండి.అజీజ్ పాషా,జక్కుల మల్లయ్య.

నీలగిరి వార్తహుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 17వ,వార్డులో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ చొరవతో మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు టి పి సి సి జాయింట్ సెక్రటరీ మహ్మద్ అజీజ్ పాషా,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల లైన ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ లకు కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ ఒక వరమని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్,సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్లు,మహిళా పొదుపు సంఘాలకు వడ్డీలేని ఋణాలు,అర్హులైన మహిళలందరి పేర్ల మీద తెల్ల రేషన్ కార్డులు మంజూరు,దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో ముఖచిత్రాన్ని మార్చిన ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా సంఘాల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు,మాజీ ఉపసర్పంచ్ కోల మట్టయ్య,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి బొడ్డు గోవిందరావు,బంటు సైదులు,బెల్లంకొండ వెంకట నారాయణ,పి.రామ్మూర్తి,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఇంట్టిమల్ల బెంజిమెన్,గంజి శివ,చిన్నం శ్రీనివాస్,ఆర్ఎంపి రెడ్డి,జానీ భాయ్ సైదమ్మ,సౌమ్య, నాగమణి, లక్ష్మి,పద్మ మంగమ్మ,కుమారి, సక్కుబాయి, విజయ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం

## - వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్.

నీలగిరి వార్తహుజూర్ నగర్

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్ ఆవరణలో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ క్షయవ్యాధి త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం,2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని తెలియజేశారు.రెండు వారాలకు మించి దగ్గు,బరువు కోల్పోవడం,తేమడలో రక్త జీరలు,రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీ గా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు.ఎక్సరే శిబిరంలో 105 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బస్తీ దవాఖాన మెడికల్ అధికారులు డా.శ్రీ ప్రియ,డాక్టర్ అష్రఫ్,కమ్యూనిటీ హెల్త్ అధికారి పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి నూర్జహాన్ బేగం,టీబీ కో-ఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ,ఉదయగిరి శ్రీనివాస్,లలిత, మాధవి,ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# తెలంగాణ ప్రభుత్వ విశిష్ట మహిళ పురస్కార గ్రహీత బండారు సుజాత శేఖర్

## తెలంగాణ సాహితీ రత్న అవార్డు పొందిన బండారు సుజాత శేఖర్

దేవరకొండ నీలగిరి వార్త

ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరికీ వారధిగా భాషను సంస్కృతిని ఆర్థిక పుష్టత కు తోడ్పడడం ఎఫ్ ఐ ఏ ఎం ఉద్దేశమని అధ్యక్షులు జగన్ బాబు గంజి తెలియజేశారు హైదరాబాద్ కర్ణాటక ముంబై భారతదేశం లో వారధి బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ బతుకమ్మపై తొలి పరిశోధకురాలు ప్రసిద్ధ కవయిత్రి తెలంగాణ ప్రభుత్వ విశిష్ట మహిళా పురస్కార్ గ్రహీత డాక్టర్ బండారు సుజాత శేఖర్ మన మధ్యలో ఉండటం వారికి గౌరవంగా తెలంగాణ సాహితీ రత్న అవార్డు ఇచ్చి ఈ వేదికపై సత్కరించడం అవార్డుకు వన్నె వచ్చినట్లు సంతోషంగా ఉందని అశోక్ కంటే , ఫైట్ క్యాం కార్యదర్శి తెలియజేశారు ఈ కార్యక్రమంలో దుబాయ్ తెలుగు ప్రజలు ఎఫ్ టి ఏ ఎం టీం పాల్గొన్నారు. ప్రముఖ కవయిత్రి పాఠ్య పుస్తక కవయిత్రి గాయని జానపద తొలి పరిశోధకురాలు డాక్టర్ బండారు సుజాత శేఖర్ ను వారిది దుబాయ్ ఎఫ్ టమ్ లో ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ మహారాష్ట్ర వారు బతుకమ్మ సంబరాలకు ఆహ్వానించి ముంబైలో తెలంగాణ సాహిత్య రత్న అవార్డును ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. దుబాయ్ లో తెలుగు రియాల్టర్స్ సంఘం బాధ్యులు ప్రముఖులు ఎస్వీ రెడ్డి చేతుల మీదుగా సత్కరించడంతోపాటు ఆమె రాసిన తెలుగేతర ప్రాంతాల్లో ఉన్న వారికి సులభంగా తెలుగు నేర్చుకునే అమ్మబడి పుస్తకాలను ఆవిష్కరించారు. ఎఫ్ టి ఏ ఎం వారు గొప్ప అభిమానంతో సత్కరించడం బతుకమ్మ సంబరాలు నిర్వహించడం తనకు ఆనందకరమని కవయిత్రి డాక్టర్ సుజాత శేఖర్ తెలియజేశారు. జగన్ అశోక్ రెడ్డి కృష్ణా బుచ్చయ్య రాఘవరావు శివరాజు రమేష్ మహిళలు మరియు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# మిర్యాలగూడ పట్టణంలో వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో భారీ దొంగతనం కేస్ లో అంతరాష్ట్ర దొంగల ముఠా ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్న నల్గొండ జిల్లా పోలీసులు

## - జిల్లా ఎస్పీ, శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 23

ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు, వారినుండి 66,50 లక్షల నగదు, ఒక బైక్, స్క్రూ డ్రైవరు, సుత్తి,మూడు సెల్ ఫోన్లు మరియు డబ్బు తగ్గిచుటకు వాడిన నల్లటి బ్యాగ్ ను కూడా స్వాధీనం చేసుకోనైనది.తేదీ 05/06.09.2025 నాడు రాత్రి నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎ టౌన్ పోలీసు స్టేషన్ పరిది లో గల వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో జరిగిన దొంగతనం కేస్ లో 80 లక్షల రూపాయల చోరి సంఘటనితో జిల్లాలో సంచలనం కలిగించినది. ఇట్టి కేసులో ఎలాంటి ఆధారాలు దొరకకుండా నేరస్థులు జాగ్రతలు తీసుకున్నారు..భారి దొంగతనం కేస్ 'ను లెంజ్ గా తీసుకున్న నల్గొండ జిల్లా పోలీసులు, నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాలతో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు పర్యవేక్షణలో సీసీస్ ఇన్స్పెక్టర్ జితేంద్ర రెడ్డి మిర్యాలగూడ ఎ టౌన్ అన్స్పెక్టర్ ఎం. నాగభూషణ రావు, హాలియా సిఐ సి. సతీష్ రెడ్డి. ఎస్సై డి. విజయ్. కుమార్, మిర్యాలగూడ టౌన్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది లతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ప్రత్యేక బృందాలు నల్గొండ జిల్లా మిర్యాలగూడ టౌన్, సూర్యపేట జిల్లా, జగ్గయపేట, ఖమ్మం జిల్లాలలో, CC కెమెరాలు పరిశీలించి, మరియు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటించి, అత్యధునిక సాకేంతిక పరిజ్ఞానం మరియు సునిశిత పరిశోదన చేసి నేరానికి పాల్పడిన దొంగల ముఠాను రాజస్థాన్ రాష్ట్రం మరియు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతములకు సంబందించిన అత్యంత సమస్యాత్మక ప్రాంతమునకు సంభందించిన వారిగా గుర్తించటం జరిగింది.తదుపరి ఈ ప్రత్యేక పోలీసు బృందాలు ఇట్టి దొంగల ముఠా పై నిఘా ఏర్పాటు చేసి ముఠా సభ్యులు దొంగతనం చేసిన డబ్బును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బిగ్గయ్యపేటలో ఉంచారు అని మరియు ఇట్టి సొమ్మును తీసుకోవడానికి జగయ్యపేటి వస్తున్నారని నమ్మదగిన సమాచారం తెలుసుకొని వల పన్ని ముగ్గురు నిందితులను అదుపులోనికి తీసుకోవడం జరిగినది. ఇట్టి ముగ్గురు నిందితులను విచారించగా వారు వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్లో దొంగతనానికి పాల్పడినది తామేనని ఒప్పుకోగా వారిని అరెస్టు చేసి చోరి పొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగినది.

### నిందితుల వివరాలు

1. మహమ్మద్ రహీం ఖాన్ తండ్రి జమాల్ ఖాన్, వ,, 45 సం,, కులం: ముస్లిం, వృత్తిబీ టీ స్టాల్ వ్యాపారం, గ్రామం: కోర్కా గ్రామం, రానివాడ మండలం, జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం,
2. ఇక్బాల్ ఖాన్ తండ్రి మహమ్మద్ ఖాన్, వ, 35సం,, కులం: ముస్లిం, వృత్తి: సౌత్ ఇండియన్ టిఫిన్ సెంటర్ వ్యాపారం, గ్రామం: పోర్రావు గ్రామం, సాయిలా మండలం, జూలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.3. లాలూ ఖాన్ తండ్రి యూసుఫ్ ఖాన్,వ,, 33సం,, కులం: ముస్లిం, వృత్తి: టీ స్టాల్ వ్యాపారం, గ్రామం పోర్రావు, గ్రామం, సాయిలా మండలం, జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.

### కేసు వివరాలు

ప్రధాన నిందితుడు మహమ్మద్ రహీం ఖాన్ తండ్రి జమాల్ ఖాన్, వయస్సు: 45 సం, కులం: ముస్లిం, వృత్తి: టీ స్టాల్ వ్యాపారం, గ్రామంబీ కోర్కా గ్రామం, రానివాడ మండలం, జాలురు జిల్లా,



రాజస్థాన్ రాష్ట్రం, ఈ నేరస్తుడు గతంలో కొంతకాలం మిర్యాలగూడ పట్టణం లోని వివిధ ప్రాంతలతో పాటు వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ ముందు భాగంలో టీ స్టాల్ లో టీ మాస్టర్ గా పనిచేసినాడు. ఇట్టి సమయంలో ఇతను వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ కు సంబందించిన లావాదేవిల వివరాలు డబ్బులను ఉంచే చోటు తదితర వివరాలను తెలుసు కొని పెద్ద మొత్తంలో డబ్బు దొంగాలించాలని దురుద్దేశంతో పదకం రచించి రాజస్తాన్ కు చెందినా తన మిత్రులు ఐనటువంటి పాతనేరస్తుడు ఇక్బాల్ ఖాన్ తండ్రి మహమ్మద్ ఖాన్, మరియు లాలూ ఖాన్ తండ్రి యూసుఫ్ ఖాన్ లతో ఇట్టి చోరి విషయాన్నీ వారికీ తెలియ పరిచి రహీమ్ ఖాన్ ప్రస్తుతం నివస్తున్న దుర్గాపురం కాలనీ జగ్గయ్య పేట కు పిలిపించుకోవడం జరిగినది. ఈ ముగ్గురు నేరస్తులు కలిసి చోరి వ్యూహ రచనలో భాగంగా ఒక హెూండా బైక్ పైన ముగ్గురు కలిసి మిర్యాలగూడ కు తేది 05.09.2025 సాయంత్రం చేరుకొని రక్కి నిర్వహించి సంచారం లేని సమయంలో పాత నేరస్థుడు పుట్బాల్ తండ్రి మహమ్మద్ ఖాన్ చోరీ చేయుటకు హెూటల్లోనికి పంపించి మిగతా ఇద్దరు హెూటల్ బయట కాపలాగా ఉండి నేరం జరిగిన వెంటనే ముగ్గురు కలిసి %ప్రశీఅఝ% బైక్ పై దుర్గాపురం కాలనీ జగ్గయ్యపేటకు వెళ్లిపోవడం జరిగింది. తర్వాత అవసరాల నిమిత్తం కొంత డబ్బును ముగ్గురు పంచుకొని వారి వారి సొంత గ్రామాలకు వెళ్లడం జరిగింది. తీసుకెళ్లే డబ్బులు కట్ చేసి తిరిగి దుర్గాపురం కాలనీ జగ్గయ్యపేట రూమ్ లో దాచిన మీతా డబ్బును పంచుకోవడం కోసం జగ్గయ్యపేటలోని తన ఇంటికి రాగా నమ్మదగిన సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ కేసును చేదించడంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన రాజశేఖర్ రాజు డీఎస్పీ మిర్యాలగూడ,ఎం జితేందర్ రెడ్డి ఇన్స్పెక్టర్ సిపిఎస్ నల్గొండ, ఎం నాగభూషణ్ రావు వన్టౌన్ మిర్యాలగూడ సతీష్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ హాలియా, సిఐ సోమ నరసయ్య, రంజిత్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, విష్ణువర్ధనగిరి, హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్ వహీద్, భాషా, వెంకట్, సాయి,విజయ్, ఫయాజ్, పుష్పగిరి, మహేష్, జునైద్, దస్తగిరి సిసిఎస్ కానిస్టేబుల్లు, నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, పోలీస్ కానిస్టేబుల్ మిర్యాలగూడ వన్ టౌన్ పిఎస్ లను జిల్లా ఎస్పీ చరణ్ పవర్ అభినందించి ప్రసంస పత్రాలను రివార్డును ప్రకటించారు.

# ఉత్తమ సేవలు అందించి ఆదర్శంగా నిలిచిన దేవరకొండ ఆర్టీసీ ఉద్యోగులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలో ఆగస్టు మాసానికి సంబంధించి ఉత్తమ సేవలు అందించి ఆదర్శంగా నిలిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం డిపోలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రీజనల్ మేనేజర్ జాని రెడ్డి హాజరై మాట్లాడారు. ఆదర్శ ఉద్యోగులుగా నిలిచిన వారికి అవార్డులు అందజేసి అభినందనలు తెలిపారు. కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. ఇదేవిధంగా ఇకముందు కూడా ఉత్తమ సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవాలని పలు సూచనలు చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు , అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం.ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు మెంబర్లు పాపరాజు, సమద్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.అవార్డ్ గ్రహీతల వివరాలులిబెస్ట్ కండక్టర్లీఎస్ రెడ్డి వి శ్రీనివాసులు వనం శ్రీనివాసులు ఆర్ లచ్చిరాం సోమ నరసయ్య అశోక్ కుమార్ ఆర్ఎస్ రెడ్డి బెస్ట్ టిమ్ డ్రైవర్స్ వెంకటయ్య. జహంగీర్ ఎల్లయ్య.ఉత్తమ డీజిల్ పొదుపు చేసిన డ్రైవర్లు కృష్ణారెడ్డి.రమేష్ నగేష్ వేణు నిరంజన్ శ్రీనివాసుల మారయ్య ,వెంకటయ్య మంగులాల్ యాదయ్య బెస్టమెకానిక్స్ ప్రసాద్. అంజయ్య ఉన్నారు



# డా.పోతుగంటి వీరాచారి జాతీయ సాహితీ కిరీటి అవార్డుకు ఎంపిక

నీలగిరి వార్త, సూర్యాపేట



నిరంతర సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోనే అతిపెద్ద సాహితీ సంస్థగా పేరుగాంచిన సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక. సాహితి చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన మొట్ట మొదటి సాహితీ సంస్థ, నాన్ స్టాప్ కార్యక్రమాలతో 36 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ రికార్డు, తెలుగు రైటర్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం తెలుగు సాహిత్యం, తెలుగుకళల పరిరక్షణ కోసం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతరం సాహిత్య సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహెూత్సవం -2025- సెప్టెంబర్ 28 ఆదివారం నాడు బిర్లా ఆడిటోరియంలో హైదరాబాదు నందు సాహితీ పట్టాభిషేక మహెూత్సవ జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త, సాహితీ రత్న డా.పోతుగంటి వీరాచారి,అక్షర సేవలను గుర్తించి,సాహిత్య సంస్కృతిక తపనను, సృజనాత్మకత ప్రతిభను గుర్తించి, తెలుగు సాహిత్యానికి చేస్తున్న అమూల్యమైన కృషికి గౌరవార్థం, జాతీయ సాహితీ కిరీటి పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీ శ్రీ ప్రపంచ తెలుగు సంస్కృతిక కళావేదిక,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈ పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. టి. పార్థసారథి మరియు జాతీయ, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు బంధు మిత్రులు అభినందించారు.

# అసలు మా వాళ్లు చేసిన తప్పేంది సార్ అంటున్న ఉత్తర ప్రదేశ్ కార్మికులు

## అరెస్టు చేసిన ఉత్తర ప్రదేశ్ కార్మికులను తక్షణమే విడుదల చేయాలి

## పోలీసులు కార్మికుల కోసం గాలింపు చర్యలను నిలిపివేయాలి

## చనిపోయిన కార్మికుడికి 25 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి

## మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి అంటున్న ఉత్తర ప్రదేశ్ కార్మికులు

## ఆర్.జనార్ధన్ ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు

నీలగిరి వార్త పాలకీడు

పాలకీడు మండలం భవానిపురం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో అవుట్ సోర్సింగ్ గా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ బలియా జిల్లాకు చెందిన వినోద్ అనే కార్మికుడు కంపెనీలో నిరంతరాయంగా వెదజల్లిన వాయు కాలుష్యం మూలంగానే శ్వాస తీసుకోలేని పరిస్థితికి నట్టబడి అస్వస్థకు గురై మృతి చెందాడని స్పష్టంగా అర్థం అవుతుందని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు.మంగళవారం నాడు పాలక వీడు మండలం జాన్ పహాడ్ కు దగ్గరలో ఉన్న డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ లో సోమవారం నాడు కార్మికుడు మృతి చెందిన ఘటనను పరిశీలించడానికి ఐ ఎఫ్ టి యు బృందం సందర్శించడం జరిగింది. కార్మికుడు చనిపోవడంతో తోటి కార్మికులు చనిపోయిన కార్మికుడికి నష్టపరిహారం చెల్లించాలని ఆందోళనకు దిగినందుకు యాజమాన్యం, పోలీసులు ఆందోళనను చెదరగొట్టడం సందర్భంగా అతిగా వ్యవహరించడం వల్లనే పోలీస్ లకు కార్మికుల మధ్య జరిగిన ఘటనే తప్ప అది ఉద్దేశ్య పూర్వకంగా జరిగింది కాదని ఆర్ .జనార్ధన్, గంటా నాగయ్య లు అన్నారు.రాష్ట్రప్రభుత్వం,యాజమాన్యమే ఈ ఘటనకు, కార్మికుని మృతికి పూర్తి బాధ్యత వహించాలని అరెస్ట్ చేసిన



కార్మికుల్ని తక్షణమే విడుదల చేయాలని, అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని,వలస కార్మికుల కోసం పోలీసులు గాలింపు చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఐఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్,నాగయ్యకు డిమాండ్ చేశారు.కార్మికుని మృతి పై విచారణ చేయడానికి వెళ్ళిన ఐ ఎఫ్ టి యు నాయకులను మూడు రోజులుగా ఫ్యాక్టరీ ఆవరణలోకి రావడానికి వీల్లేదని పోలీస్ లు ఆంక్షలు విధించడాన్ని తీవ్రంగా నిరసించారు. ఫ్యాక్టరీ పై ధర్నాకు దిగారు.సిమెంట్ ఫ్యాక్టరీ లో చట్టపరమైన రక్షణ, భద్రతా ప్రమాణాలు, ఏ లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యలు ఏవీ లేకుండా కార్మికులను అతి తక్కువ వేతనాలతో గొడ్డు చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు.ఫ్యాక్టరిలో పనిచేస్తున్న కార్మికుడు చనిపోతే వీక్లి ఆఫ్ లో ఉన్నాడని దబాయిస్తు పోలీస్ వాళ్ళను రక్షణ పెట్టుకొని కార్మికులకు అన్యాయం చేయాచూస్తుందని,సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం చర్యను అన్ని రంగాల కార్మికులు ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కొనుకుంట్ల సైదులు, కామల్ల శీను, సహాయ కార్యదర్శి దేశోజు మధు, సామ నర్సిరెడ్డి, దాసరి నరసింహ, మామిడాల ప్రవీణ్, ఇందూరు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చెవి ముక్కు గొంతు వైద్య శిబిరం

**నీలగిరి వార్త గరిడేపల్లి..**

గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో E.N.T వైద్యులు డాక్టర్ నిత్యా సంతోషిని ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపును ఉద్దేశించి వారు మాట్లాడుతూ చెవికి సంబంధించి వినికిడి సమస్యలు ,చెవిలో నుండి చీము కారడం ఇతర రుగ్మతలు ఉన్నట్లయితే ముందుగానే గుర్తించి చికిత్స చేయించుకోవాలన్నారు. మరి ముక్కు కు సంబంధించి శ్వాస తీసుకునేటప్పుడు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే చికిత్స చేయించుకోవాలన్నారు. ఈరోజు మొత్తం 60 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు . చెవి ముక్కు గొంతు సంబంధిత వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరేష్ , సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్ స్టాఫ్ నర్స్ యశోద ఏఎన్ఎం కవిత అంజలి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో నిలిచిన అభివృద్ధి పనులు

**అభివృద్ధి విషయంలో చర్చకు సిద్ధమే..**

**మీరు చేసిన అభివృద్ధి పనులతో ఆధారాలతో**

**చర్చకు రావాలి కాంగ్రెస్ నాయకులకు సవాల్...**

**బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి ,సెప్టెంబర్ 23**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గట్టుప్పల మండలం లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని టిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిసి కర్నాటి వెంకటేశం ఆరోపించారు. మంగళవారం ఆయన గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల అభివృద్ధిపై తెలిసి తెలియని సోయలేనోళ్లు చర్చకు రమ్మని పిలుస్తోంటే నవ్వొస్తుందన్నారు. గత బి ఆర్ ఎస్ హయాంలో మంజూరైన పనులే తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్న ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. దానికి తోడు మంజూరైన పనులను రద్దుచేసి మండల అభివృద్ధి విషయంలో వెనుకకు నెట్టారన్నారు. సబ్ సెంటర్ కు మరో 20 లక్షల రూపాయలు, వాయి లపల్లి నుండి గట్టుప్పల్ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 3 కోట్ల 50లక్షలు రూపాయలు మంజూరు చేసి ప్రోసిడెంట్ తెప్పించిన ఘనత తమదే అన్నారు. మంజూరు చేయించిన రోడ్డును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు.అంతంపేట నుండి గట్టుప్పల్ రోడ్డు నిర్మాణం, గట్టుప్పల్ నుండి పుట్టపాక వరకు బీటి రోడ్డు రెన్యూవల్, ఇడికూడ నుండి గట్టుపల్ వరకు సిఆర్ఎఫ్ ద్వారా 30కోట్లమంజూరు చేయించామన్నారు. గట్టుప్పల్ నుండి లచ్చమ్మ గూడెం వరకు డబల్ రోడ్డు నిర్మాణం మంజూరు చేపిస్తే ఈఎంసి దగ్గర పెండింగ్లో ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న రజకుల కొరకు 10 లక్షల నిధులతో రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపించామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 3 వందల



మగ్గాలు పంపిణీ చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఇప్పుడు పెండింగ్లో ఉన్న మగ్గాలకు దిక్కు లేదని హేళన చేశారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా 12 లక్షల వ్యయంతో రెండవ స్మశాన వాటికను తీసుకొచ్చిన ఘనత తనదేనన్నారు. 10 లక్షలతో సొసైటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ముందడుగు వేశానన్నారు. 12 లక్షలు రెండవ స్మశాన వాటిక నిర్మాణ శంకుస్థాపన బండను పీకేసిన నాయకులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దగ్గర ఎం విలువ ఉందో చెప్పాలన్నారు. గట్టుపల్ అభివృద్ధి పనుల విషయంలో ప్రతి పనిలో కూడా నా పాత్ర ఉంది అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకురాని కాంగ్రెస్ నాయకుల వల్ల ఏమి ఉపయోగమో ప్రజలు ఆలోచించాలని అన్నారు.అభివృద్ధి చేసే ఆలోచన కాంగ్రెస్ నాయకులకు లేదని ప్రజలు సరైన సమయంలో వారికి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గొరిగె సత్తయ్య, మాజీ సర్పంచ్ లు కర్ణాటీ అశోక్,పోరెడ్డి ముత్తారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తోటకూర శంకర్, ఐతరాజు హనుమంతు,చిలుకూరి అంజయ్య,పున్న కిషోర్,గంజి కృష్ణయ్య,భానావత్ ఘాశీరాం,కర్నాటి శ్రీనివాస్, దోర్నాల అమరేందర్,కర్నాటి అబ్బయ్య,పెదగాని శ్రీనివాస్,పురుషోత్తం, ఆనంద్ కుమార్,కర్నాటి వెంకటేశం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు చేయూతగా లోకకళ్యాణ మేళ

**- మేప్మా పిడి,మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి.**

**నీలగిరి వార్త, సూర్యాపేట**

సూర్యాపేట పట్టణంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న లోకకళ్యాణ మేళలో భాగంగా వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మేప్మా పిడి, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డితెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులకు పీఎం స్వానిది పథకం కింద మొదటి విడతలో 15 వేల రూపాయలు, రెండో విడతలో 25 వేల రూపాయలు, మూడో విడతలో 50 వేల రూపాయల రుణాలు మంజూరు చేసి, వారి వ్యాపారాల విస్తరణకు తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. వ్యాపారుల కుటుంబ సభ్యుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి వారికి వివిధ రకాల బీమా పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.స్ట్రీట్ ఫుడ్ వ్యాపారుల కోసం ఆహార భద్రత, పరిశుభ్రతపై ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు . ఎఫ్ఎస్ఎస్ఏఐ కోఆర్డినేటర్ డాక్టర్ శంకర్నారాయణ ప్రసంగిస్తూ , శుభ్రత, నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో మేప్మా డీ ఎం సి జి.వసంతకుమార్, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్, టీఎంసీ ఇ.శ్వేత, సి.ఒలు ఎన్ .రోజా, సిహెచ్. సువర్ణ, బి.ఉమారాణి, పెద్ద సంఖ్యలో వీధి వ్యాపారులు పాల్గొన్నారు.






# హాలియాలో గర్జించిన గ్రామీణ వైద్యులు

**గ్రామీణ వైద్యుల పై దాడులు నిలిపివేయాలి**

**సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం**

**ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి టైంలో**

**కూడా గ్రామీణ వైద్యులు గ్రామాలలోనే సేవలందించారు**

**నీలగిరి వార్త/ హాలియా/ సెప్టెంబర్ 23**

గ్రామీణ ప్రాంతాలలో మారుమూల ప్రాంతాలలో, ఏజెన్సీ ఏరియాలలో, రాత్రనకా పగలనకా, ఎండనక, వాననక , వైద్యం చేసేవాడు డబ్బులు ఇచ్చినా ఇయ్యకున్నా పిలిస్తే పలికేవాడు, ఆపదంటే ఆదరించేవాడు, ఇంటికి వెళ్లి వైద్యం చేసేవాడు, గ్రామీణ వైద్యుడు పల్లెలో ఎలాంటి ప్రాబ్లం వచ్చిన పరమిత పద్ధతులలో వైద్యం చేస్తున్నాడు. కానీ దోచుకోవట్లేదు. పది రూపాయలు 20 రూపాయలకు వైద్యం చేస్తున్నాడు. కానీ ఎంబిబిఎస్ డాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగం ఉండి కూడా ప్రైవేటు హాస్పిటల్ పెట్టుకుంటూ వేలకు వేలు ఫీజులు వసూలు వసూలు చేస్తున్నారా ఏమన్నా ఆర్ఎంపీలు., కార్పొరేట్ హాస్పిటల్ ఏమన్నా పెట్టుకున్నారా. మా పొట్ట ఎందుకండి కొట్టేది మేము పేదరికం నుంచి వచ్చిన వాళ్ళం కష్టసుఖాలు తెలిసిన వాళ్ళం మీలాగా ఏసీలలో కూర్చునే వాళ్ళం కాదు మేము. దయచేసి మా మీద దాడులు ఆపండి. మారుమూల ప్రాంతాలలో ప్రజలకు సేవలు చేస్తున్నాం. కరోనా లాంటి మహమ్మారి ప్రపంచనాన్ని గడపాలించిన ముమ్మారిని కూడా ఆ టైంలో ఆర్ఎంపీ డాక్టర్లు ఎందరో సేవలందించారు ప్రజలకి . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామీణ వైద్యులకు తగిన సౌకర్యాలు కల్పించాలని గ్రామీణ వైద్యులు వేడుకుంటున్నారు



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల

**బతుకమ్మ పాట పోస్టర్ విడుదల కళాకారులకు ప్రోత్సాహం**

**దేవరకొండ నీలగిరి వార్త**

కళాకారులను కళలను ప్రోత్సహించడం కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ముందుంటుందని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన ముసిని అంజిబాబు స్నాపర్ యూట్యూబ్ ద్వారా విడుదలైన బతుకమ్మ పాట పోస్టర్ ను మంగళవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనే వినాయక చవితి పురస్కరించుకొని గతంలో ఓ పాటను విడుదల చేశారని ప్రస్తుతం దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బతుకమ్మ పాటను విడుదల విడుదల చేసినట్లు తెలిపారు . పాట మంచి ప్రజారణ పొంది మరిన్ని పాటలు నిర్మించాలని దేవరకొండ కళాకారులను కలలను లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఎప్పుడు ప్రోత్సహిస్తుందని తెలిపారు. మల్టీ టాలెంటెడ్ యూట్యూబ్ యూట్యూబ్ ముసిని అంజిబాబు లయన్స్ క్లబ్ మిత్ర దేవరకొండ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, కోశాధికారి చిలుకూరు వెంకటేశ్వర్లు, పులిజాల వెంకటేశ్వర్లు , ఆర్య, ముశిని అంజన్, తదితరులు పాల్గొన్నారు




# మార్కాపురంలో మినీ మిర్చి యార్డ్ ఏర్పాటు చేయాలి

**అసెంబ్లీలో డిమాండ్ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

**మార్కాపురం, సెప్టెంబర్ 23,నీలగిరివార్త ప్రతినిధి:**



పశ్చిమ ప్రకాశం జిల్లాలోని రైతుల సంక్షేమం కోసం విశేషంగా శ్రమిస్తున్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో కీలకమైన అంశాన్ని ప్రస్తావించారు. మార్కాపురంలో మినీ మిర్చి యార్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మిర్చి సాగులో ప్రధానంగా ఉండే మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లో ప్రతి సంవత్సరం దాదాపు లక్ష ఎకరాలలో మిర్చి పంట సాగు అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులు తమ ఉత్పత్తిని దూరంగా ఉన్న గుంటూరు మిర్చి యార్డుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఇది రవాణా ఖర్చులు, శ్రమ, సమయ వ్యయం వంటి సమస్యలు కలిగిస్తున్నదని చెప్పారు.ఈ నేపథ్యంలో, రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న మార్కాపురంలో మినీ మిర్చి యార్డ్ ఏర్పాటు చేస్తే రైతులకు నేరుగా లాభాలు చేకూరుతాయని ఎమ్మెల్యే నారాయణరెడ్డి వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు ఇరువురు రైతుల సమస్యలను అర్థం చేసుకొని, త్వరలోనే మినీ మిర్చి యార్డ్ మంజూరుకు చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రకటనతో పశ్చిమ ప్రకాశం రైతుల్లో ఆనందం నెలకొంది. రైతుల శ్రమకు గౌరవం కలిగించే నిర్ణయంగా ఇది నిలిచిపోతుందని పలువురు అభిప్రాయపడ్డారు

# నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో విస్తృత సమావేశం నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**నీలగిరి వార్త/ నల్గొండ/ సెప్టెంబర్ 23**

ఈ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలతో, ప్రజా చైతన్యంతో ఏర్పడిన ప్రభుత్వం నేడు ప్రతి వర్గానికీ అండగా నిలుస్తుందని గుర్తు చేస్తూ,భవిష్యత్తు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు,జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు




# మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పి కె.నరసింహ ఐ.పి.ఎస్

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: సెప్టెంబర్ 23**



మునగాల:పోలీస్ కార్యాలయాల తనిఖీలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ కెనరసింహ ఐ.పీ.ఎస్. మునగాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. ముందుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తన సిబ్బందితో కలిసి గౌరవ వందనంతో ఎస్పీ కి స్వాగతం తెలిపారు,కార్యాలయం ప్రాంగణంలో ఎస్పీ మొక్కలునాటి కార్యాలయం పరిసరాలు పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డ్స్ ను, కోర్టు విధులను, ఎన్ఫోర్స్మెంట్ రికార్డ్స్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సర్కిల్ అధికారిని ఆదేశించారు. కార్యాల యంనందు రికార్డులను పటిష్టంగా నిర్వహించాలని,పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు సమిష్టిగా పని చేయాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణ పటిష్టంగా ఉన్నప్పుడే కింది స్థాయిలో ప్రజలకు విలువైన సేవలు అందుతాయని, సిబ్బంది పటిష్టంగా పనిచేస్తే కేసుల పెండెన్సీ తగ్గుతుందని సూచించారు.సర్కిల్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. జాతీయ రహదారి ఎక్కువగా రద్దీగా ఉన్నందున రోడ్డుప్రమాదాల నివారణకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సి.ఐ మరియు స్థానిక ఎస్సైని ఆదేశించారు. రోడ్డు భద్రతా మరియు సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. విజయవాడ హైదరాబాద్ లను కలిపే ప్రధాన రహదారి ఉన్నందున అక్రమ రవాణా జరగకుండా నిఘా పటిష్టంగా ఉంచాలని తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు సర్కిల్ ఎస్సైలు సూర్యాపేట, నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్, మోతే ఎస్సై అజయ్, డిసిఆర్బి ఎస్ఐ యాకూబ్, డిసిఆర్బి ఏఎస్ఐ అంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ రెడ్డి, సి.సి.సందీప్, ఉన్నారు

# ఫుట్బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు

**హైదరాబాద్,సెప్టెంబర్23నీలగిరివార్త ప్రతినిధి:**

అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అభినందించారు. ఇటీవల అఖిల భారత ఫుట్బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డును సౌమ్య అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె ఆటలో చూపిస్తున్న ప్రతిభను సిఎం ప్రశంసించారు. మంగళవారం సిఎం రేవంత్రెడ్డిని క్రీడాకారిణి సౌమ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్ అథారిటీ- ఎండి సోనీ బాలాదేవి, తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.మహ్మద్ అలీ రఫాత్, ప్రధాన కార్యదర్శి పాల్గుణ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు

## - అమ్మవారిని అన్నపూర్ణేశ్వరి అలంకారంతో మకర వాహన సేవ, చంద్రప్రభ వాహన సేవ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.





శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా అలంకరించారు. ఈ రోజు అమ్మవారికి ఉదయం బ్రహ్మచారిణి, సాయంకాలం దేవజా దుర్గా క్రమాలలో పూజారాధనలు జరిపారు. ఉదయం మకర వాహన సేవ సాయంకాలం చంద్రప్రభ వాహన సేవపై ఊరేగించారు. నవదుర్గా క్రమంలోని బ్రహ్మచారిణి దుర్గా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకుల దృష్టిని శరీరంలోని స్వాదిస్టాన చక్రంమీద కేంద్రీకరింపజేసి సాధకుడిని విష్ణుమూర్తి యొక్క అనుగ్రహానికి పాత్రులను చేసి అధికారం, జ్ఞానం రెండింటిని ప్రసాదిస్తుంది. దేవజా దుర్గా ఈమె సమస్త దేవతా కోపసంభూత, సాధకుడిని భాదిస్తున్న అసూరీ శక్తులను దునిమి పారేస్తుంది.

మకర వాహనం మీద అమ్మవారిని గంగా భవాని గాను, చంద్రప్రభ వాహనం మీద అమ్మవారిని రాజరాజేశ్వరి గాను అలంకరించారు. మకర వాహనం మీద గంగాభవానిగా అమ్మవారిని దర్శించడం వల్ల జలగండాలుదూరమవుతాయిచంద్రప్రభ వాహనం మీద రాజరాజేశ్వరిగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల సాధకుడు చంచలత్వాన్నివీడి మనస్సు స్థిరమై సాధనలో నిమగ్నమవుతాడు. మూడవ రోజు మంత్ర దీక్షకు సంకేతంగా అమ్మవారిని గాయత్రిగా అలంకరిస్తే ఆ మంత్ర దీక్షకు ముందు రెండవ రోజు సాధకుడి తల్లితో సహా భోజనం పెడతారు దానికి సంకేతంగా రెండవ రోజు అన్నపూర్ణేశ్వరిగా అమ్మవారిని అలంకరించడంలోని నేపథ్యం. ఈ అన్నపూర్ణేశ్వరి అలంకారంలో వున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఆకలి బాధలు దరిచేరవు, భక్తులకు మృష్టాన్నప్రాప్తి కలిగి అధిక కాలం సాధన కొరకు వెచ్చించే బుద్ధి ఏర్పడుతుంది.

ఈ రోజు కార్యక్రమాలకు ఉబయధాలుగా సూర్యకుటీర్ అధినేతలు శ్రీ తంగళ్ళపల్లి తిరుమలదేవి సంపత్ కుమార్, శ్రీ హర్షవర్ధన్-డాక్టర్ మానస, కుమారి వైష్ణవి, కరీంనగర్ వాస్తవ్యులు శ్రీ యాద సత్యదీప్ ప్రవళిక దంపతులు యాద రూహి, శ్రీ బాలచంద్ర హెూళ్ళ-రేణుఖ దంపతులు, శ్రీ చంద్రశేఖర శెట్టి-జ్యోతి దంపతులు, కొప్ప నాగరాజా శెట్టి-ప్రభావతీ దంపతులు, అన్నపశెట్టి-హేమ దంపతులు, శ్రీ సందీప్ శెట్టి నమ్రతా దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు.సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.

# మేడారం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతర అభివృద్ధి, ఆలయ విస్తరణ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడారం పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# జిఎస్టి తగ్గింపు షురూ సామాన్య ప్రజల సంబరాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దసరా కానుకగా నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గింపు పై సామాన్య ప్రజలు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు -ఎర్రబెల్లి ప్రదీప్ రావు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు, కొత్త జీఎస్టీ స్లాబ్లు మంగళవారం నుండి అమలులోకి వచ్చిన సందర్భంగా నేడు వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎల్బీనగర్ ప్రాంతం లోని డి మార్ట్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ సందర్శించి వినియోగదారుల యొక్క అభిప్రాయాన్ని తెలుసుకొని వారి యొక్క సంతోషాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావుకి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపులు ప్రత్యేకంగా సామాన్య ప్రజలు ఉపయోగించేటువంటి ఆహార పదార్థాలు, రోజువారి వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, బ్యూటీ ఫిజికల్ సర్వీసెస్లో, ఇంటి నిర్మాణ ఖర్చులు, ఆటోమొబైల్స్ వీటితోపాటు సామాన్య ప్రజలు రోజు ఉపయోగించేటువంటి వస్తువుల పైననే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు చేయడం చాలా సంతోషకరమని తెలియజేశారు. వీరితోపాటు జిఎస్టి అభియాన్ జిల్లా కన్వీనర్ రత్నం సతీష్ షా, కో కన్వీనర్ కుచన క్రాంతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పూలెపాక మార్టిన్ లూథర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్,మండల అధ్యక్షులు అపురూప రజనీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కొమాకుల నాగరాజు, డివిజన అధ్యక్షులు మామిడాల సతీష్, మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత తదితర బిజెపి నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణకై కదలండి

## సెప్టెంబర్ 28న హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయండి. రిటైర్డ్ జడ్జి బి. చంద్రకుమార్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



పత్తి రైతుల సదస్సు సందర్భంగా వరంగల్ నగరం అబ్బని కుంటలో తెలంగాణ రైతు సంఘ భవనంలో ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్ జడ్జి బి చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న ఉద్యమకారులను ఉప చట్టం ద్వారా అణచి వేయడం నియంత్రతలో బాగానే దేశంలో తీవ్ర సంక్షోభం ఏర్పడి ఉంది నిరుద్యోగం పెరిగిపోతుంది ప్రభుత్వం ఉద్యోగం నేయమాకాలు పరిశ్రమల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు తొలగించడం, వేతనాలు తగ్గించడం, పని గంటలు పెంచడం, రైతుల పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం అప్పుల భారంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులు నిరుద్యోగులు కార్మికులు సమాజంలో అన్ని రంగంలో తీవ్ర మవుతున్న సంక్షోభాన్ని పరిష్కరించలేక ప్రజలపై తీవ్రమైన నిర్బంధాన్ని ఉపయోగించడం ద్వారా రాష్ట్ర వ్యవస్థను రద్దు చేసి కేంద్రీ కృత రాజధాని స్థాపించి దేశలో ఆర్ఎస్ఎస్ మార్గదర్శకం లో బిజెపి కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది సయ్యం ప్రతి పత్తి కలిగిన సంస్థలను ఉపయోగించుకొని ప్రజాస్వామ్య హక్కులను హరించి వేసే దాడులు జరుగుతున్నాయి బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఈడీ దాడులు మరింత దున్నుకుడిగా మారాయి. మైనార్టీలను టార్గెట్గా చేస్తున్నారు అంతేకాదు బిజెపి, ఆర్ఎస్ఎస్ బావ జలాన్ని వ్యతిరేకించే ఎంతమంది కుల మతాలతో సంబంధం లేక అణచివేతకు గురి అవుతున్నారు. దీనిని ప్రతిఘంట్టించడానికి చేయడానికి చైతన్యమంతమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడం ఎంతో అవసరం అని అన్నారు

అనేకమైన ప్రజా సమస్యలపై ఈనెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో జరిగే రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా శ్రీ ప్రశాంత్ భూషణం సీనియర్ న్యాయవాది (సుప్రీంకోర్టు) ఇంకా కొందరు మేధావులు హాజరవుతున్నారు కావున ఈ సదస్సుకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ,సోమ రామ్మూర్తి, సోమిడి శ్రీనివాస్, ఓదెల రాజయ్య ,సిరిల రవీందర్, ఐటం నాగేష్ ,నరసింహ, సుధామల భాస్కర్ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం

## ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు పెద్దారపు రమేష్

## ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సమస్యలతో సతమతమవుతున్న కార్మిక వర్గం సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యత ఏకైక మార్గమని నర్సంపేట ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ సి టి యు గౌరవ అధ్యక్షుడు పెద్దారపు రమేష్ అన్నారు.

మంగళవారం నర్సంపేట పట్టణంలో ఐరన్, హార్డ్వేర్, ప్లైవుడ్ షాపుల్లో పనిచేసే కార్మికుల సంయుక్త సమావేశం పాశం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘ గౌరవాధ్యక్షులు పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మిక వర్గం తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడి కలబడితే తప్ప తమ హక్కులను సమస్యలను పరిష్కరించుకోలేరని ఇది చరిత్ర నిరూపించే సత్యమని ఆ దిశలో వివిధ షాపుల్లో పనిచేసే కార్మికులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు బాధ్యతలను హక్కులను స్వీకరించి ఐక్యతను చాటుకు సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఏఐసిటియు జిల్లా కోశాధికారి ఎండి మాషూక్ మాట్లాడుతూ శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మిక వర్గానికి అఖిలభారత కార్మిక సంఘాల వేదిక (ఏఐసిటియు) అండగా నిలబడి ఉద్యమిస్తుందని తెలిపారు. అనంతరం నర్సంపేట ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా పెద్దారపు రమేష్ అధ్యక్షులుగా పాశం రాజిరెడ్డి ఉపాధ్యక్షులుగా ముత్యాల భద్రయ్య ప్రధాన కార్యదర్శిగా కుడుతాళ రాజు కోశాధికారిగా సముద్రాల అశోక్ సహాయ కార్యదర్శిగా చింతల శ్రీనివాస్ రెడ్డి గౌరవ సలహాదారులుగా మహమ్మద్ మసూక్ కార్యవర్గ సభ్యులుగా దూదే మల్లయ్య మాదాటి మనీ రాసమల్ల కృష్ణమాచారి పోతబోయిన శ్రావణ్ సంగేపు శ్రావణ్ పి వాసు కె శ్రీను తదితలతో పాటు కార్మికులు పాల్గొన్నారు.



# నాగమయ్య గుడి ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉర్సు నాగేంద్ర స్వామి దేవస్థానము నందు కొండ దంపతుల ఆదేశాల మేరకు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ చేత ధర్మకర్తల ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది .తోట నర్స య్య చైర్మగా ఎక్స్ఆఫీషన్ మెంబర్ ,ఆలయ ప్రధాన పూజారి శ్రీరామ్ శర్మ, ధర్మ కర్తలుగా వడ్లకొండ జగన్నాథం,ఈదుల లావణ్య,వనం వేణు,శంకేసి అనిల్ కుమార్,విలాసారం సంధ్య.ఈ కార్యక్రమానికి సహకరించిన కొండ దంపతులకు రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు కి 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ధన్యవాదాలు తెలపడం జరిగింది .ఇట్టి కార్యక్రమానికి ఆలయ ఈవో ప్రసాద్, రాష్ట్ర నాయకుడు మీసాల ప్రకాష్ ,మాజీ కార్పొరేటర్ కత్తిరిశాల వేణుగోపాల్, మహిళా నాయకురాలు విజయ రామచందర్,తరాల రాజమణి,బత్తిని అఖిల్ ,దాసి రాందేవ్,జినుక రమేష్,మునుకుంట్ల చంద్రమౌళి .ఎండి బషీర్,కంచె నరేష్, బోలుగొడ్డు మనోహర్,పాలకుర్తి శ్రీనివాస్,ఈదుల బిక్షపతి, కుమార్,కలకొట్ల రమేష్,పాల రంజిత్,ఈదుల రమేష్ తదితరులు పాల్గొన్నారు



# ముదిగొండలో ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహణ

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 23.

ముదిగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ - శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ తులసి జారే రోగులకు పరీక్షలు చేసి, వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంకం అరుణదేవి, నస్రీన్ జహాన్, సిబ్బంది మధుసూధనరావు, రామారావు, లత, పద్మావతి, కుమారి, శారద తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎందరో మహిళలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

# పిల్లల్లో పోషణ లోపం ఉండకూడదు

## - జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చిన్న పిల్లల్లో 6 సంవత్సరాల లోపు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదని జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి అన్నారు. పోషణ మాసం మరియు స్వస్త నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఆత్మకూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మేఘ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయంతి హాజరై %ూఎజ% పరిధి లోని అంగన్వాడీ కేంద్రాల పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేపించారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ స్వాతి, హెల్త్ సూపర్వైసర్ రాజ్యలక్ష్మి పిల్లలుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు, ఈ కార్యక్రమం లో పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, ఐసిడిఎస్ సూపర్వైసర్ ఉమాదేవి మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.





Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పుట్టిన ప్రతి బిడ్డకు పౌష్టికాహారం విద్య అందేలా చూడాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రతి బిడ్డకు పౌష్టికాహారం విద్య అందించాలి 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ 2025 వరకు జరుగుతున్న పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి 42 డివిజన్లలోని ఆదర్శకాలనీ, మాలవాడఅంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ పిల్లలకు ఉపయోగించే పౌష్టికాహా ర పదార్థాల వినియోగంపై తల్లులకు అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రంలో స్వదేశీ బొమ్మలను తయారీ చేసి పిల్లలతో ఉపయోగించటం వల్ల వారు మానసికంగా అభివృద్ధితోపాటు చిన్న కండరాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి పిల్లలకు పోషకాహారము విద్య అందించటంలో అంగన్వాడి టీచర్లు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు అనంతరం గర్భిణీ ఆహ్వానము (శ్రీమంతం) పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించటం జరిగింది

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అనిత జ్యోతి రాణి వినీత, ఆశా శారద,ఆయాలు మమతా యమునా స్వరూప తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



# జాగ్రత్తలు తీసుకుంటూ దేవీ నవరాత్రులు జరుపుకుందాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్తే ఏర్పాట్లను చేయాలని సీపీ ఆదేశించారు.

# విలీన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల

ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్-23:

ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగర కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, దీనికి అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నిర్దేశిత లక్ష్యం మేరకు ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు వంద శాతం పూర్తి చేయాలి

డిసెంబర్ చివరి నాటికి ఎఫ్.ఎల్.ఎన్. లో గణనీయమైన మార్పు సాధించాలి

కంప్యూటర్ల మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలి

విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-23::





పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించి ఎఫ్.ఎల్.ఎన్., ఆధార్, అపార్ అప్డేషన్, ఎఫ్.ఆర్.ఎస్., భవిత సెంటర్, మధ్యాహ్న భోజనం, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. ఎఫ్.ఆర్.ఎస్. అమలులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. మన జిల్లాలో 90 శాతం ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు జరిగేలా కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్. అమలులో జాబితాలో క్రింది నుంచి ఉన్న పది కాంప్లెక్స్ సి.ఆర్.పి. లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించేందుకు చేపట్టిన ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు పరిశీలించాలని అన్నారు. దసరా తర్వాత ప్రతి వారం డి.ఈ.ఓ. ఆధ్వర్యంలో 4, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్, ఎం.ఈ.ఓ ల ఆధ్వర్యంలో 6, కాంప్లెక్స్ హెచ్.ఎం. పరిధిలో 5 పాఠశాల లను సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్. అమలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సమగ్రమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ డిసెంబర్ చివరి నాటికి ఖమ్మం జిల్లా విద్యార్థుల ఎఫ్.ఎల్.ఎన్. మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి అధికారి ముందస్తు షెడ్యూల్ నిర్దేశించుకొని ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలలో జాబితాలో క్రింద నుంచి ఉన్న ఐదు మండలాలు వచ్చే సమావేశం నాటికి ఇంప్రూవ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నెల రోజుల లోపు 100 శాతం తప్పనిసరిగా ఆధార్ కార్డు, అపార్, కుల ధృవీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, దీనికి అనుగుణంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, మండలాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నేర్పే అంశాలు జీవితాంతం చాలా ఉపయోగపడతాయని చాలా స్టడీస్ చెప్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో 28 అంగన్వాడీ కేంద్రాలను ప్రి ప్రైమరీ విద్య వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని, దసరా సెలవులో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేసిన తర్వాత పండుగ వాతావరణంలో ప్రీ ప్రైమరీ విద్యాసంస్థలను ప్రారంభోత్సవం చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో నియమించే ఆయాల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు. వర్క్ అడ్జెస్ట్ మెంట్ ప్రకారం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులు సంబంధిత పాఠశాలలో తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్ లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పీఎం పోషన్ మధ్యాహ్న భోజనం పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్న భోజనం పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 4 హౌస్ గా విభజించి వారి మధ్య క్రీడల్లో మంచి ఆరోగ్యకరమైన పోటీ ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నాటికి వంద శాతం డైట్ భవనం నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. 20 భవిత సెంటర్ లలో చేపట్టిన మరమ్మత్తు పనులు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని, ఈ పనులను మండల విద్యాశాఖ అధికారులు దగ్గర ఉండి పనులు చేయించాలని అన్నారు. 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ స్కిల్ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, మండల నోడల్ అధికారులు, సి.ఆర్.పి.లు, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క- సారలమ్మలను దర్శించుకున్న. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హెలికాప్టర్ ద్వారా గద్దెల ప్రాంతానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ కి స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క%–%సారలమ్మ గద్దెల వద్ద మంగళవారం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తో కలసి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గద్దెల ప్రాంతానికి చేరుకున్న వారికి ఆలయ అధికారులు, మేడారం పూజారులు సాంప్రదాయ నృత్యాలు, డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మేడారం గద్దెల ప్రాంగణాన్ని ఆధునికరించే డిజిటల్ మ్యాప్ ను విడుదల చేసారు. జాతర నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరిష్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారం పర్యటనకు వచ్చిన సీఎంను శాలువాతో సత్కరించిన వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర సందర్భం గా మేడారం లోని తల్లుల గద్దెల ప్రాంగణం లో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు మంగళవారం మేడారం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి శాలివతో సత్కరించిన నగర మేయర్ గుండు సుధారాణి. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులతో కలిసి గద్దెల వద్ద తల్లులను దర్శించుకున్న మేయర్.



# 27న జిల్లా కోర్టులో సైకిల్, స్కూటర్ స్టాండ్ కు బహిరంగ వేలం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కోర్టులో 2025-26 సంవత్సరానికి గాను సైకిల్, స్కూటర్, కారు స్టాండ్ నిర్వహణ అనుమతి కోసం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 27వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సైకిల్ స్కూటర్ స్టాండ్ నిర్వహణకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు సూపరింటెండెంట్ ( అకౌంట్స్), ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్ట్ హనుమకొండ పేరున 27వ తేదీన మూడు గంటల్లోగా రూ. 1000 ని డిపాజిట్ చేసి అదే రోజున సాయంత్రం నాలుగు గంటలకు కోర్టు కాంప్లెక్స్ లో నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. నియమ నిబంధనల మేరకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో వెల్లడించారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి.

బిల్లుల చెల్లింపు కై క్షేత్రస్థాయిలో పరిశీలనలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. గ్రేటర్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులు పూర్తయిన నేపథ్యంలో వాటికి బిల్లుల చెల్లింపుల కోసం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.

ఈ సందర్భం గా కమిషనర్ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 వ డివిజన్లోని దీన్ దయాల్ కాలనీ, 50 వ డివిజన్లోని ఇందిరా కాలనీ, రాంపూర్ జవహర్ కాలనీ గోపాల్పూర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డ్రైన్ లు, రోడ్ల నిర్మిత సంబంధ పనుల ప్రమాణాలను ఎం బి బుక్ ల ప్రామాణికం గా కొలతలు వేయించి ధ్రువీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాంపూర్ ప్రాంతంలో బల్దియా ఉద్యానవనాల విభాగం ద్వారా సెంట్రల్ మీడియన్ లో ఏర్పాటు చేస్తున్న మొక్కలను కమిషనర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రవి కుమార్, డీఈ రాగి శ్రీకాంత్, రాజ్ కుమార్, సారంగం, ఏఈ మేనక, హార్టికల్చర్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విలాసాగర్ అంగన్వాడీ కేంద్రలలో పోషణ ఉత్సవాలు మాస ఉత్సవాలు

### ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ లో పోషణ మాస ఉత్సవాలు సందర్భంగా కోదురుపాక సెక్టర్ పరిధిలో మండలం విలాసాగర్ అంగన్వాడి సెంటర్ లో ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సుప్రవైజర్ నిర్మల ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమం చేశారు ఇందులో భాగంగా రోజువారి ప్రణాళికలో భాగంగా అట్టపెట్టలతో తయారుచేసిన బొమ్మలు మరియు డ్రాయింగ్ చేసి పిల్లలతో ప్రదర్శన చేయడం జరిగింది మరియు పోషణ మాస ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విలాసాగర్ అంగన్వాడి టీచర్లు శైలజ రాజేశ్వరి లక్ష్మీబాయి వజ్రమ్మ కవిత ఆయలు పిల్లలు గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ రాజన్న ఆలయంలో ఈఓ కార్యాలయం భీమేశ్వర సదన్‌కు తాత్కాలిక మార్పు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆలయంలోని కార్యాలయాలను తాత్కాలికంగా భీమేశ్వర సదన్‌కు మార్చారు ఈరోజు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈఓ కార్యాలయం కూడా భీమేశ్వర సదన్‌కు మార్చబడింది ఈఓ కార్యాలయంతో సహా ఇంజనీరింగ్ గణాంక పరిపాలన లీజుల మరియు ఇతర విభాగాలు భీమేశ్వర సదన్‌కు తాత్కాలికంగా మార్చబడ్డాయి నూతనంగా ఏర్పాటు చేసిన ఈవో కార్యాలయంలో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ మార్పు ఆలయ విస్తరణ పనులు పూర్తయ్యే వరకు కొనసాగనుంది తద్వారా ఆలయ పరిపాలన సజావుగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు ఇచ్చట రాజన్న ఆలయ ఈఓ రమాదేవి ఏఈఓ పర్యవేక్షకులు ఆలయ ఉద్యోగుల సంఘం సభ్యులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో బతుకమ్మ సంబురాలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా ఫ్యామిలీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ దంపతులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి శ్రీవాణి రాధాక్రిష్ణ బతుకమ్మ సంబురాలు, ఆటల పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం ఎన్. రాధాక్రిష్ణ మాట్లాడుతు సింగరేణి సి అండ్ ఎండీ ఎన్ బలరామ్ అదేశాలతో బతుకమ్మ సంబురాలు అన్ని ఏరియాలలో ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఫ్యామిలీ డే వేడుకలలో భాగంగా ఆటల పోటీలు, పాటలు, నాట్య ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, నవరాత్రుల వేళ, సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు అందరికీ తెలిపారు. బతుకమ్మ సంబురాలు, ఆటల పోటీలు, పాటలు, నాట్య ప్రదర్శనలో గెలుపొందిన విజేతలకు జిఎం దంపతులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్.ఓ.టూ జిఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి నాయకులు కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సి.ఏం.ఓ.ఏ.ఐ అధ్యక్షుడు రమేష్, సీనియర్ పి.ఓ శంకర్, సింగరేణి సేవ సమితి సభ్యులు, మహిళ క్లబ్ సభ్యులు, పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### శృంగేరి పర్యటన విషయాలను జిల్లాలో పలు అంశాలను ముఖ్యమంత్రి కి వివరించిన విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై జిల్లాకు సంంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ చర్చించడం జరిగింది ఇచ్చట రాజన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ ఇండియా చాంపియన్ షిప్ టోర్నమెంట్లో మెడల్స్ పొందిన కరాటే విద్యార్థులకు బీసీ సాధికారిత సంఘం ఘన సన్మానం

### - కొండ దేవయ్య గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం తెలంగాణ రాష్ట్రం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇటీవల సౌత్ ఇండియా చాంపియన్ షిప్ కరాటే టౌరమెంట్లో పాల్గొని గెలుపొంది మెడల్స్ సాధించిన సుమారు 30 మంది ఒ కినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులకు బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మున్నూరు కాపు సత్రంలో కండువాలతో సన్మానించి విద్యార్థులను అభినందించారు.కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు ఉద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్ కు విద్య ఎంత అవసరమో విధ్యార్థులు ధృడంగా ఆరోగ్యంగా ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం అంత అవసరమని భవిష్యత్లో నిత్యజీవితంలో కరాటే నేర్చుకున్న వారికి ఎంతో ఉపయోగపడుతుందని,పై చదువుల్లో ఉద్యోగాల్లో కూడ కరాటే నేర్చుకొని సర్టిఫికెట్స్ మెడల్స్ సాధించిన వారికి సరియైన గుర్తింపు ప్రాతినిత్యం ఉంటుందని కొండ దేవయ్య అన్నారు కరాటే అసోసియేషన్ రాష్ట్ర కరాటే ఒకినా వ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ తన ఆధ్వర్యంలో ఎంతో మంది విద్యార్థులు జిల్లా రాష్ట్ర అంతర్ రాష్ట్ర అంతర్ జాతీయ స్థాయిలో కరాటే టోర్నమెంట్లో పాల్గొని ఎన్నో బంగారు పథకాలను ఇతర మెడల్స్ సాధించారని అంతే కాకుండా తన శిక్షణలో సుమారు 60 మందికి పైగా బ్లాక్ బెల్ట్స్ సాధించారని మన్నాన్ అన్నారు కరాటే పలు కార్యక్రమాలకు గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్నందుకు కొండ దేవయ్యకి మన్నాన్ ధన్యవాదాలు తెలిపారు.

పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను తల్లి తండ్రులు గుర్తించి ప్రోచ్చహించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కూడా



కరాటే విద్యను ఇతర క్రీడలను మరింత ముందుకు తీసుకెళ్లాలని,పై చదువుల్లో ఉద్యోగాల్లో ఉపాధిలో కరాటే ప్రతిభావంతులను వారు కష్టపడి సాధించిన మెడల్స్ ను గుర్తించి తగిన ప్రాతినిథ్యం కల్పించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు మారం కుమార్ బీసీ జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ కరాటే విద్య చాలవిలువైనదని కష్టమైందని కరాటే నేర్చుకున్న విధ్యార్థులు వారి ఆత్మ రక్షణ కొరకు మాత్రమే వినియోగించు కోవాలని కరాటే నేర్పిన గురువులు తల్లి తండ్రులు గర్వించదగ్గ మెడల్స్ ను సాధించాలని రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠలు సాధించే విధంగా కృషి చేయాలని విద్యార్థులను కోరారు కార్యక్రమంలో జిల్లా బీసీ నేతలు కూరగాయల కొమురయ్య తుపుకారి సత్యయ్య తోట రాజు కుంభం రవి ఇల్లందుల వెంకటేష్ ఇప్పాపూల అజయ్ సీహెచ్ రామస్వామి గౌడ్ ఎట్టెం సాయికృష్ణ చిలుక దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు వేద గాయత్రి రూపంలో అమ్మవారు దర్శనం

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..**



తెలంగాణ వరసిద్ధి వినాయకుడిగా భక్తులు కొలుస్తారు... బ్రహ్మశ్రీ గంగవరం విజయ ఆంజనేయ శర్మ దంపుతున్న ఆశీస్సులతో.. కామారెడ్డి పట్టణ కేంద్రంలో పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ (శివపురం) లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రంలో కొలువుదీరిన అమ్మలగన్న మాయమ్మ ముగ్గురమ్మల మూల పూటమ్మ శ్రీ మహంకాళి మహాలక్ష్మి సరస్వతి రూపిని శ్రీ భవాని భువనేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రులఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం భవాని అమ్మవారు వేద గాయత్రి మహాదేవి రూపంలో అలంకృతులై నారు. మంగళవారం రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి యొక్క మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులతో అమ్మవారిఅనుగ్రహ ఆశీస్సులు పొందారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన అర్చకులు..యజ్ఞం సంపత్ కుమార్ శర్మ.ఆలయకమిటీ అధ్యక్షులు. సుతారిఅంజయ్య ప్రధానకార్యదర్శి.బుంబోతుల రవీందర్ గౌడ్. కోశాధికారి. బి.విశ్వనాథం.మరియు కార్యవర్గ సభ్యులు శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండవ రోజు గాయత్రిదేవి రూపం దుర్గ మాత దర్శనం

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి...**



రామారెడ్డి మండల కేంద్రంలో రామారెడ్డి యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రుల వేడుకలను భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. రెండవ రోజు గాయత్రీ మాత రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. రామారెడ్డి గ్రామంలో దుర్గామాతను నెలకొల్పడం దాదాపు 25 నుండి 30 సంవత్సరాల రామారెడ్డి యూత్ ఆధ్వర్యంలోదుర్గామాతను నెలకొల్పడం జరిగింది. అలాగే రామారెడ్డి గ్రామంలో వేడుకలను గ్రామస్తులు కుటుంబ సభ్యులతో



పాటు మహిళలు యువకులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. రెండవ రోజు గాయత్రి మాత రూపంలో అమ్మవారుదర్శనమిచ్చారు. దుర్గామల వేసుకుని దుర్గాదేవి నిమజ్జనం చేసే వరకు ప్రతిరోజు పూజా కార్యక్రమంలోపాల్గొంటారు. రామారెడ్డి గ్రామంలో యువత భక్తిశ్రద్ధలతో దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాలను నిర్వహించడంచాలా సంతోషంగా ఉందని నవరాత్రుల ఉత్సవకమిటీ సభ్యులు మరియు రామారెడ్డి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.అమ్మవారి ఆశీర్వాదం రామారెడ్డి గ్రామ ప్రజలపై ఉండాలని అందరికీఆయురారోగ్యాలు ప్రసాదించాలని భక్తులు కోరుకుంటున్నాను. ఈరోజు పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మానాల అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పై అవగాహన

### - ఐసీడీస్ సుప్రవైజర్ మమత ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు పోషణ మాసంలో భాగంగా రుద్రంగి మండలం కేంద్రంలోని మానాల 1 అంగన్వాడీ కేంద్రంలో మరియు దసరా నాయక్ తండ మరియు వీరుని తండ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత గారు మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బరువు తక్కువ పిల్లలు పుట్టడం నివారించవచ్చు పౌష్టికాహారం పిల్లలకు ఇవ్వడం ద్వారా పిల్లల్లో లోప పోషణ కుంటూ పడకుండా చూడొచ్చు తల్లులకు ఈ వివిధ వంటకాలపై అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అంజలీదేవి శారద రజిత వసంతలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా మూడవ రోజు బతుకమ్మ పండుగ

### ఆలయ ఈఓ రమాదేవి మహిళలతో కలిసి బతుకమ్మ కోలాటం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి చిన్న బతుకమ్మ పండుగ మూడవ రోజు ఉత్సవాలు ఘనంగా జరిగాయి మహిళలు అందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ వేషధారణలో అలరించి సందడి చేశారు ఆలయ ధర్మగుండంలో మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎల్ రమాదేవి మహిళలతో కలిసి బతుకమ్మ కోలాటల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు

## వేములవాడ హత్యకేసు చేదించిన పోలీసులు ఇద్దరు అరెస్ట్ ఒకరు పరారీ

### భూమి వివాదమే రమేష్ హత్యకు దారితీసింది

### వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఇటీవల చోటుచేసుకున్న దారుణ హత్యకేసును పోలీసులు చేదించారు భూమి వివాదం నేపథ్యంగా సిరిగిరి రమేష్‌ను పథకం ప్రకారం హత్య చేసినట్లు దర్యాప్తులో బయటపడింది పోలీసుల వివరాల ప్రకారం చందుర్తిలో గల భూమిని ఎస్సీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ కోసం సిరిగిరి రమేష్ పేరుతో భూమి రిజిస్ట్రేషన్ చేసిన చిత్రం రవి తరువాత భూమి తిరిగి ఇవ్వకపోవడంతో వివాదం తలెత్తింది ఈ నేపథ్యంలో భూమి తనకు దక్కాలనే ఉద్దేశంతో చిత్రం రవి ఎద్దండి వెంకటేష్ మరియు అలా వంశీలకు సూపరి ఇచ్చి రమేష్‌ను హత్య చేయాలని పథకం వేశారు సెప్టెంబర్ 19న రాత్రి 8 గంటల సమయంలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి అందులో నిద్రిస్తున్న రమేష్‌ను అలా వంశీ కాళ్లు పట్టుకోగా చిత్రం రవి వెనుక సీట్లో కూర్చొని గట్టిగా పట్టుకున్నాడు. డ్రైవర్ సీటులో కూర్చున్న ఎద్దండి వెంకటేష్ కత్తితో రమేష్ గొంతు ఛాతిపై పలు సార్లు పొడిచి అక్కడికక్కడే హత్య చేశాడు అనంతరం శవాన్ని వేములవాడ నంది కమాన్ సమీపంలోని నందీశ్వర టౌన్‌షిప్ వెంచర్‌లో వదిలిపెట్టారు పోలీసులు వెంటాడుతారనే భయంతో పరారవుతుండగా వేములవాడ పట్టణంలోని సాయిరక్ష దాబా సమీపంలో ఎద్దండి వెంకటేష్ అలా వంశీలను పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి ఇన్నోవా కారు ఒక మొబైల్ ఫోన్ హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు ప్రస్తుతం మాస్టర్ మైండ్ ఉపయోగించిన చిత్రం రవి పరారీగా ఉండగా ఆయన కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని అదనపు పోలీస్ సూపరింటెండెంట్ శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

# ఐ డి ఓ సి లో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలలో భాగంగా, మంగళవారం ఐ డి ఓ సి లో బీసీ,ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో డి ఎస్ సి డి ఓ వెంకటేశ్, డిబిసిడిఓ జయరాజ్, డిటిడిఓ సతీష్ యాదవ్, ఏబిసిడిఓ చక్రధర్, హెచ్ డబ్ల్యూ ఓ లు పవన్, సునీత, స్వప్న, సరిత, గంగాసుధ, మంజుల, సుజాత, స్వామి, రాజేశ్వర్, టీఎన్జీవో అధ్యక్షులు వెంకటరెడ్డి, దేవరాజు, విద్యార్థినులు, వసతి గృహ సిబ్బంది మరియు పలువురు పాల్గొన్నారు.



# ప్రీ ప్రైమరీ స్కూలు పీఎం శ్రీవిద్యను అంగన్వాడీలోనే కొనసాగించాలి

## - అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రీ ప్రైమరీ స్కూలు పీఎం శ్రీవిద్యను అంగన్వాడీలోనే కొనసాగించాలి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత. మంగళవారం కామారెడ్డి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాల్గవ మహాసభలు జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయం నందు లక్ష్మి అధ్యక్షతన జరిగినది

ఈ మహాసభను ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత మేనిఫెస్టో పెట్టిన విధంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని.అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఇచ్చి. ప్రీ ప్రైమరీ స్కూలు మరియు పిఎం శ్రీవిద్యను అంగనవాడి లోనే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని మాట్లాడడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్వాడీల పైన పని భారం పెరిగిపోతుందని దీని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని .అలాగే అంగన్వాడీ లకు కొత్త మొబైల్ ఫోన్లు అలాగే ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ వరకు ఏదో ఒకటి చేయించాలని అలాగే టీచర్ల ఆయాల పోస్టులు భర్తీ చేయాలని. మెనూ చార్జీలు పెంచి డబుల్ సిలిండర్ ఇవ్వాలని అలాగే వంట పాత్రలు ఇంటి అద్దెలు చెల్లించాలని, బిఎల్ఓ డ్యూటీ రద్దు చేసి పండగ సెలవులు ఇవ్వాలని, రికార్డులు ప్రభుత్వమే సప్లై చేసి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ప్రైవేట్ స్కూలుకు పంపకుండా అంగన్వాడి సెంటర్ లో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని. అలాగే పెన్షన్ రిటైర్మెంట్ ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు నూతన జిల్లా కమిటీ ఎన్నిక యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సిఐటియు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షురాలుగా ఇందిర కార్యదర్శిగా బాబాయ్ కోశాధికారిగా సరిత ఉపాధ్యక్షులుగా లక్ష్మి యాదమ్మ అనసూయ దేవకరణ మహాదేవి సహాయ కార్యదర్శులుగా విజయ సురేఖ సునీత సుమలత గౌరీ సవిత వీరితోపాటు 30 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.




# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఆకస్మిక తనిఖీ

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని అర్జునగిరి గ్రామంలో జరుగుతున్న ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. వి. చిట్టి నాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్య ఆద్వర్యంలో ఎన్ ఏ డి సి పి పథకం క్రింద (నేషనల్ అనిమల్ డీసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం) 2019 సంవత్సరం నుంచి భారత ప్రభుత్వం ఈ వాక్సిన్ ను ఉచితంగా అందిస్తుందని, 2030 సంవత్సరం నాటికి గాలి కుంటు వ్యాధి లేని దేశంగా చూడటం ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పాడి రైతులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని టీకాలు వేయించుకుంటే పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా ఉంటుందని సూచించారు. గాలి కుంటు వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గి పని చేసే సమర్థ్యం కూడా తగ్గిపోతాయనీ, వ్యాధి సోకిన తల్లి పాలు త్రాగే దూడలు కు మరణం సంభవించవచ్చు.తక్షణ వైద్యం అందించక పోతే పశువు చనిపోయే ప్రమాదం ఉందనీ.ఇప్పటివరకు చీడికాడ మండలంలో 4265 పశువులకు, మాడుగుల మండలం లో 3615 పశువులకు ఈ టీకాలు వేసినట్లు తెలిపారు.

అనంతరం పెద గోగాడ పశు వైద్య శాలను సందర్శించారు. ఈ కార్యక్రమం లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ సంతోష్, పశు సంవర్ధక సహాయకుడు గంగు నాయుడు పాల్గొన్నారు.



# చుక్కాపూర్ ఆయుశ్మాన్ ఆరోగ్య మందిర్ ను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ చుక్కాపూర్ ఆయుశ్మాన్ ఆరోగ్య మందిర్ ( ఆరొగ్య ఉప కేంద్రం) ను అకస్మిక తనిఖీ చేసినారు. ఇట్టి తనిఖీలో ఈ కేంద్రంలో అందుతున్న ఆరొగ్య సేవల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఇట్టీ ఈ కేంద్రంలో వసతులు మెరుగు పర్చాలని సూచించారు. నీటి సరఫరా వసతి కల్పించడానికి తగు ఏర్పాట్లు చేయాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదెశించారు. ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లో రోజుకి ఎంత మంది రోగులు వస్తారు, ఎంత మంది గర్భిణీ లకు పరీక్షలు చేస్తున్నారు అని ఆరా తీశారు. గర్భిణీ పరీక్షల కోసం కావలసిన ఎక్సామినేషన్ మంచాలు / టేబుల్స్ ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లో అందుబాటులో లేని విషయం గమనించిన కలెక్టర్ జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారిని అడుగగా అవి సరఫరా లేవని తెలుపగా మొత్తం ఎన్ని ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లకు మంచాలు / టేబుల్స్ అవసరం అవుతాయో ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారిని ఆదేశించినారు. గ్రామం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరియు డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ తనిఖీలో జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ , జిల్లా ఉప వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారి డా. ప్రభు దయా కిరణ్ , వైద్య అధికారి డా. ఆదర్శ్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రకృతి వ్యవసాయ సాగును పరిశీలించిన రీజనల్ డైరెక్టర్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

చీడికాడ మండలంలో అమలు జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ సాగును రీజనల్ డైరెక్టర్ నీరజ, రీజనల్ టెక్నికల్ అధికారి కృష్ణారావు, డిపిఎం సిహెచ్ లచ్చన్న మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా అధికారుల బృందం మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలను మంగళవారం స్వయంగా పరిశీలించారు. అధికారులు మొదటగా ఏ గ్రేడ్ ఏటీఎం ప్లాట్లను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పొందుతున్న లాభాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, మార్పులు, అనుభవాలను తెలుసుకున్నారు. రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు, నేల సారవంతత పెరుగుదల, ఆరోగ్యకరమైన ఆహారం వంటి అనేక లాభాలను వివరించారు. అదే సమయంలో మార్కెట్ సవాళ్లు వాతావరణ మార్పుల కారణంగా వచ్చే సమస్యలను కూడా వివరించారు. అధికారులు చెట్టుపల్లి గ్రామంలోని వరిలో అంతర పంటలు మోడల్‌ను పరిశీలించారు. మెట్ట వరి సాగు విధానంపై ఇ డి ప్రత్యేకంగా రైతుల నుండి వివరాలు సేకరించారు. ఈ మోడల్ పంటలో నీటి వినియోగం తగ్గడం, వ్యయభారం తగ్గడం, పంట దిగుబడులు మెరుగుపడటం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశంలో పాల్గొని ప్రకృతి వ్యవసాయం విస్తరణలో వారి పాత్ర, సంఘాల ద్వారా రైతులకు అందుతున్న మద్దతు, గ్రామస్థాయి మార్పుల గురించి విశ్లేషించారు. ఈ సందర్భంగా రైతులు,సంఘ సభ్యులు భవిష్యత్తులో మరిన్ని మోడల్ ప్లాట్లు ఏర్పాటు చేయాలని, సహకారంతో ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా విస్తరించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహారాలను ఉన్నాయనీ తెలిపారు.



# శాశ్వత కాజ్వే నిర్మాణానికి అధికారులు ఓకే

## అధికారులకు అభినందనలు తెలుపుతున్న గ్రామస్తులు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కట్టవాని అగ్రహారం విజయరామరాజుపేట మధ్య శాశ్వత కాజ్వే నిర్మాణానికి ఆర్ అండ్ బి అధికారులు మంగళవారం సర్వే నిర్వహించారు. రెండు గ్రామాలను కలుపుతూ విశాఖ డైరీ ఆధ్వర్యంలో నిర్మించిన వంతెన ఇటీవల వర్షాలకు కృంగిపోయిన విషయం తెలిసిందే. దీంతో సుమారు 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడమే కాకుండా చోడవరం వడ్దాది వెళ్లాలంటే 20 నుండి 30 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయం గ్రామస్తులు మీడియాను ఆశ్రయించడం మీడియాలో కథనాలు ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి కాజ్వే నిర్మించేందుకు నిధులు కేటాయించినట్లు ప్రకటించారు. అయితే శాశ్వత కాంక్రీట్ కాజ్వే నిర్మించాలని అధిక ప్రవాహం వచ్చినప్పుడు కాజ్వే పైనుండి నీరు ప్రవహించిన ఇబ్బంది తలెత్తదని దీనిపై అధికారులు స్పందించాలని గ్రామానికి చెందిన టిడిపి నేత జె భీమరాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు అధికారులను కోరడం తో స్పందించిన అధికారులు గ్రామస్తుల కోరిక మేరకు శాశ్వత కాంక్రీట్ కాజ్వే నిర్మించేందుకు సర్వే నిర్వహించారు. ఈ సమస్యను పరిష్కరించమని ఆదేశించిన మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

# ఖిలా వరంగల్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ ఇక్బాలును

## శాలువా కప్పి పూల బొకేతో సన్మానించిన పిఎసిఎస్ చైర్మన్ మాజీ కార్పొరేటర్ కేడల జనార్ధన్ పద్మ బృందం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఖిలా వరంగల్ తహసిల్దార్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ఇక్బాల్ తాసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పూలబోకెనందించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో పిఎసిఎస్ కిలా వరంగల్ చైర్మన్ కేడాల జనార్ధన్ మాజీ కార్పొరేటర్ కెడల పద్మ రంగసాయిపేట్ రామాలయ మాజీ చైర్మన్ వల్పదాసు కృష్ణ స్థానిక నాయకులు దామర కొండ కరుణాకర్ కర్రకుమార్ పూసల కిరణ్ ఆకుతోట నరసయ్య తదితరులు తాసిల్దార్ గని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.




# కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా కైలాసపురం, కాచారం శ్రీ శ్రీ రేణుక బసవలింగేశ్వర వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళ వారం అభిషేకాలు కుంకుమార్చన ప్రత్యేక పూజలు జరిపారు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గజ్వేల్ ఆర్యవైశ్య ప్రముఖుడు తోట బిక్షపతి , శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ వ్యవస్థాపకులు తాటిపల్లి రవీందర్ గుప్తా లు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా భువనగిరి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త ఇంటర్నేషనల్ వాణిజ్య విభాగం అధ్యక్షులు జిల్లా మెడికల్ అసోసియేషన్ నాయకులు సంఘ సేవకులు కుక్కుటపు చంద్రశేఖర్ గుప్త పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం హాజరైన భక్తులకు కీర్తిశేషులు భోగ వెంకటరత్నం జ్ఞాపకార్థం భోగ బాల్రాజ్ కృష్ణవేణి భోగ వెంకటేశం లక్ష్మీ సిద్దేశ్వర్ ల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.భువనగిరి నివాసకులు విజయలక్ష్మి భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్ గుప్తా రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు బిజ్జల విశ్వనాథం గుప్తా ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాస కాటన్ జిన్నింగ్ మిల్ రఘునాథ్ పల్లి ఆర్యవైశ్య నాయకుడు బిల్లు నాగన్న గుప్తా స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సాల్వేర్ ఉపేందర్ హరే రామ హరే కృష్ణవిద్యాలయం భోగ పాండురంగం గంగసానిపల్లి రేణుక ఎల్లమ్మ ట్రావెల్స్ కొలిపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# సచివాలయ ఉద్యోగుల నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ యొక్క పిలుపుమేరకు కొవ్వూరు మండలంలో పనిచేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులు నిరసన కార్యక్రమాల్లో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం భోజన విరామ సమయంలో ప్లకార్డులు తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగస్తుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సీనియార్టీ లిస్టు విడుదల చేసి ప్రమోషన్లు ఇవ్వాలని అలాగే అరియర్స్ కల్పించాలని ప్రొఫెషన్ పిరియడ్ లో కన్సాల్ట్ డెటెడ్ పే కింది పనిచేసినందుకు గాను రెండు సంవత్సరాల తొమ్మిది నెలలకు కూడా నేషనల్ ఇంక్రిమెంట్స్ కల్పించాలని పేర్కొన్నారు.

గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థికపరమైన అంశాలు అన్నీ కూడా వెంటనే చెల్లించాలని కోరారు. సచివాలయ ఉద్యోగులకు డోర్ టు డోర్ సేవలన్నీ కూడా పూర్తిగా తొలగించి ప్రభుత్వ విధులను పూర్తిస్థాయిలో ఒక నిర్దిష్ట జాబ్ చార్ట్ ప్రకారం నిర్వహించేలా చూడాలని ప్రభుత్వం జాయినింగ్ తేదీ ఆధారంగా ఆధారంగా ఐదు సంవత్సరాల పూర్తి అయిన వెంటనే బదిలీలు చేపట్టడం జరిగిందన్నారు, అలాగే జాయినింగ్ తేదీ ఆధారంగా ఆరు సంవత్సరాల పూర్తి అయిన ప్రతి ఉద్యోగికి కూడా ఏఏఎస్ ఇంక్రిమెంట్స్ కల్పించాలని అలాగే ఆరు సంవత్సరాల పూర్తయిన ప్రతి ఉద్యోగికి కూడా ప్రమోషన్లు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులుందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డు తో నిరసన కార్యక్రమాలు పాల్గొని తమ నినాదాలు చేశారు.







## మోడీ స్ఫూర్తిదాయక నేత: జాన్వీకపూర్

భారత ప్రధాని మోదీ నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. ఆ ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ కార్యక్రమానికి హాజరుకావడం నాకు చాలా ఆనందంగా ఉంది. దేశంలోని వారందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ అన్నారు. 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయనాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో అందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు.

## నాలుగుసార్లు మృత్యుముఖం నుంచి బయటపడ్డా కాంతారా నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి వెల్లడి

'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో నాలుగు సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ ఒ తనను కాపాడాడని నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీ-మ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. కాంతార చాప్టర్ 1' టీ-మ్‌లోని వారు ధూమపానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు- కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని రిషబ్ తెలిపారు. కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. నా కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసిందని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.

## పవన్, చిరు కాంబోలో మూవీ రామ్‌గోపాల్ వర్మ ఆసక్తిక పోస్ట్

దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన తాజా పోస్ట్‌తో మెగా అభిమానులను ఆకర్షించారు. చిరంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై సెప్టెంబర్ 22కు 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్ట్‌ను రీషేర్ చేసిన రామ్‌గోపాల్ వర్మ.. చిరు, పవన్ కలిసి సినిమా తీయాలని కోరారు.మీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ మెగా పవర్ జోష్ నింపినట్లు అవుతుంది. ఆ చిత్రం ఈ శతాబ్దంలోనే మెగా పవర్ సినిమా అవుతుందని రామ్‌గోపాల్ వర్మ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఒకవేళ ఇదే జరిగితే ఈ సినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తే బాగుంటుందని నెటిజన్లు వారి అభిప్రాయాలను కామెంట్స్ చేస్తున్నారు. ఇక చిరు నటించిన తొలి సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అన్నయ్యపై పవన్ కల్యాణ్ అభిమానం చాటారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. చిరంజీవి పుట్టకతోనే యోధుడని పేర్కొన్నారు. ఆయనకు రి-టైర్మెంట్ ఉండదని ప్రశంసలు కురిపించారు. పవన్ పోస్ట్‌కు స్పందించిన చిరు.. ఆ మాటలు తనను పాత రోజులకు తీసుకెళ్లాయని తెలిపారు.



## మిరాయ్‌లో వైబ్ ఉంది పాట జోడింపు

యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించిన సైన్స్-ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'మిరాయ్' సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల మంచి కలెక్షన్లు రాబడుతూ, తేజ సజ్జ కెరీర్‌లో మరో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. అయితే, సినిమా విడుదల రోజున ప్రేక్షకులు ఓ విషయంలో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ప్రమోషన్లలో సెన్సేషన్‌గా మారిన 'వైబ్ ఉంది' అనే పాట, చిత్రంలో ఎక్కడా కనిపించకపోవడం ఆ నిరాశకు కారణమైంది. యూత్‌లో దూసుకుపోయిన ఈ పాటను థియేటర్లో చూసేందుకు వచ్చినవారికి అది కనిపించకపోవడం కొంత డిజప్పాయింట్ చేసింది. చివరికి ప్రేక్షకుల డిమాండ్‌కు తలొగ్గిన చిత్రబృందం, సెప్టెంబర్ 23 నుండి 'వైబ్ ఉంది' పాటను సినిమాలో ప్రత్యేకంగా కలిపి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు- అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ పాటను స్క్రీన్ మీద చూడాలని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఈ పాట థియేటర్లలో ప్రదర్శించ బోతున్నట్టు- తెలిసిన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీ ఇప్పటికే వంద కోట్ల వసూళ్లు క్రాస్ చేయగా, రానున్న రోజులలో మరిన్ని రికార్డులు సాధించనుందని అంటున్నారు.

## బేబీబంప్‌తో కత్రినా కైఫ్

బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.

